## సబ్ కే సాత్... సబ్ వికాస్ విధానాన్ని మార్చుకున్న బిజెపి



2లో..




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 24, ఆగష్టు 2024 16 పేజీలు


# అధికారుల కళ్ళకి గంతలు

నేషనల్ హైవేపై గుంటలు

ఇకనైనా అధికారులు మేల్కొనరా అంటూ ప్రజల చురకలు

ప్రమాధాలకు నిలయం 163వ జాతీయ రహదారిపై గుంటలు

అధికారుల పనితీరుకు అద్దం పడుతున్న నాసిరకం పనులు..



16లో..

గోవిందరావుపేట, ఆగస్టు 23, ప్రభాతవార్త :

పసర చౌరస్తా 163వ జాతీయ రహదారి గుంతలతో ప్రమాదకరంగా మారాయి. రహదారి గుండా ప్రయాణించాలంటే వాహనదారులు తీవ్ర భయాందోళనకు గురౌతున్నారు. గుంతలు పడిన రోడ్లకు మరమ్మతులు చేయాల్సి ఉన్నా, సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదనే ఆరోపణలు మిన్నంటుతున్నాయి. గోవిందరావుపేట మండల పరిధి పసర చౌరస్తా కోటగడ్డ క్రాస్, గోవిందరావుపేట, చల్వాయి, 163వ జాతీయ రహదారి ...

# ఓరుగల్లుకు హైడ్రా..?



హైదరాబాద్ తరహా హైడ్రా రావాలని కోరుకుంటున్న ప్రజలు

భూకబ్జాదారుల్లో వణుకు

అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీలు సహకరిస్తాయా...?

2 లో..

హన్మకొండ జిల్లాబ్యూరో- ప్రభాతవార్త: ఈ సంస్థకు కమీషనర్‌గా రంగనాథ్‌ను నియమించగా హైదరాబాద్‌లో గత పది సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో కబ్జాకు గురైన చెరువులు, కుంటలు, ప్రభుత్వ అసైన్డ్ భూములతో పాటు దేవాదాయ పరిధిలోని భూములు వాటిలో అక్రమంగా వెలిసిన నిర్మాణాలు భయభ్రాంతులను సైతం గత నెల రోజులుగా నేలమట్టం చేస్తూ హైదరాబాద్‌లో హైడ్రా హల్‌చల్ చేస్తున్న విషయం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తుంది. పార్టీలకు అతీతంగా ఎవరిని వదిలిపెట్టవద్దని అక్రమ నిర్మాణాలు ఎవరివైనా అవి అధికార పార్టీ ప్రతిపక్షాలని చూడకుండా తమ పని తాము చేసుకుంటూ ముందుకు వెళుతున్న నేపథ్యంలో అలాంటి సంస్థ తమకు రావాలని, ఓరుగల్లు ఉమ్మడి జిల్లా ప్రజలు కోరుతుండటం విశేషం. ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో గ్రామ, మండల నియోజకవర్గ, జిల్లా కేంద్రంతో పాటు ఓరుగల్లు నగరంలో అనేక ప్రభుత్వ అసైన్డ్, చెరువు శిఖం దేవాదాయ శాఖ భూములు వేల కోట్ల రూపాయలు విలువ చేసే నగర భూములను భూకబ్జాదారులు కాజేసిన ఘటనలు కోకొల్లలు, ప్రధానంగా హైదరాబాద్ రాజదాని తర్వాత రెండో రాజదానిగా పిలువబడుతూ అభివృద్ధిలో అతివేగంగా ముందుకు వెళుతున్న చారిత్రాత్మక ఓరుగల్లులో హైదరాబాద్ తరహా భూముల ధరలకు రెక్కలొచ్చాయి.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు తాము రాష్ట్రంలో అధికారంలోకి వస్తే భూకబ్జాదారుల బరతం పడుతామని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామి నెరవేర్చడానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం హైడ్రా అనే ప్రత్యేక సంస్థను దానికో కమీషన్‌ను నియమించి రాష్ట్ర రాజదాని హైదరాబాద్ నగరంలో ఆ సంస్థకి స్వతంత్ర ప్రతిపత్తి కల్పించిన విషయం తెలిసిందే.

# గంజాయి మత్తులో యువత

- గుట్టు చప్పుడు కాకుండా విక్రయాలు వినియోగం
- మత్తులో అతివేగంగా డ్రైవింగ్
- తరచుగా గొడవలు పడడం





2 లో..

వెంకటాపురం అర్బన్ ప్రభాతవార్త:

వెంకటాపురం మండలంలోని ప్రధాన కూడలిలో యువత గల కొంతకాలంగా గుట్టు చప్పుడు కాకుండా గంజాయికి బానిసలు అయినట్లు తెలుస్తోంది. గ్రామాల్లోని యువతకు చర్ల, భద్రాచలం, ఛత్తీస్‌ఘఢ్ నుండి కొతమంది గంజాయిని తీసుకొచ్చి ఇక్కడ విక్రయిస్తున్నటులన సమాచారం. ఈ మండలానికి దగ్గరలో ఉన్న ఛత్తీస్‌ఘఢ్ రాష్ర్టంలో నుండి రాత్రికి రాత్రి మండలానికి తరలిస్తున్నట్లు సమాచారం. వెంకటాపురం ప్రధాన కూడలి అయినా అంబేద్కర్ సెంటర్ జగదాంబ సెంటర్ వేప చెట్టు సెంటర్‌లో జోరుగా అమ్మకాలు జరుగుతున్నవి అని సమాచారం. దీంతో రోజురోజుకీ మత్తు పదార్ధాలకు బానిసలు అవుతున్న స్థానికులు సంఖ్య పెరుగుతుంది. వెంకటాపురం మండలంలో దాదాపు 50 మంది యువత గంజాయి బానిసైనట్లు సమాచారం. జల్సాలు అలవాటు పడిన కొందరు యువత రాత్రి 10 గంటలు దాటిన తర్వాత రోడ్లపై సంచరిస్తున్నారు. ఈ నేపథ్యంలో వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి కుర్రాడు సిగరేట్ మాటునా గంజాయి సేవిస్తూ మత్తులో తులుతున్నారు. నిర్మానుష ప్రదేశాలకు వెళ్లి గంజాయి సేవిస్తున్నారని స్థానికులు చర్చించుకుంటున్నారు. అంతేకాకుండా ఇతర ప్రాంతాలకు చెందిన కొందరు యువకులు మండలంలోని కొందరు యువకులకు నిర్మానుష ప్రదేశాలకు వెళ్లి రహస్యంగా గంజాయిని గుట్టు చప్పుడు కాకుండా విక్రయిస్తున్నట్లు సమాచారం.

## అక్రమాలకు పాల్పడితేనే గతంలో సస్పెండ్ ?

అయినా మారని ఏఈ వ్యవహారం

ఏఈకి కొమ్ముకాస్తున్న ఎస్.ఈ ?

మెటీరియల్ గోల్ మాల్‌లో ఎస్.ఈ పాత్ర ఎంత ?

అనుమానస్పదంగా భూపాలపల్లి ఎస్.ఈ వ్యవహారం



2లో..

ములుగు, ఆగస్టు 23, ప్రభాతవార్త : ములుగు జిల్లా తాడ్వాయి మండలం విద్యుత్ ఏఈగా విధులు నిర్వర్తిస్తున్న వేణు కుమార్ గతంలో పలు అవీనీతి అక్రమాలకు పాల్పడి సస్పెండ్ అయినట్లు తెలిసింది. అయినా అతని వ్యవహార శైలిలో మార్పు రాకపోవడం విడ్డూరంగా ఉంది. తాడ్వాయి ఏఈగా విధుల్లో చేరక ముందు సదరు ఏఈ కొత్తగూడెం సౌత్ విభాగం లో ఏఈ గా విధులు నిర్వర్తించాడు.

# ఓరుగల్లుకు హైడ్రా..?

మొదటి పేజీ తరువాయి

ఓరుగల్లు నగరంలోని హన్మకొండ, వరంగల్, కాజీపేట సిటీలో ఎక్కడ కొనాలన్నా ఒక గజానికి 50వేల నుండి లక్షా50వేల వరకు ధర పలుకుతుండటంతో ఓరుగల్లు విలీన గ్రామాలలో సైతం ఎకరాకు కోటి నుండి నాలుగు కోట్ల వరకు మార్కెట్‌లో ధర పలుకుతుండటంతో గత పది సంవత్సరాలలో గుట్టలు, చెరువు శిఖం, అసైన్డ్ ప్రభుత్వ భూములు, దేవాదాయ శాఖ భూములు సైతం కబ్జాదారులు కాజేశారన్న ఆరోపణలు ఉన్నాయి. గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు మంత్రులు సైతం బినామీ పేర్లపైన భూములను ఆక్రమించి వెంచర్లుగా మార్చి ప్లాట్లు చేసి అమ్మి కోట్ల రూపాయలు దండుకున్నారన్న విమర్శలు కోకొల్లలు, అయినా నాడు అధికారంలో ఉన్నారు కాబట్టి తమను అడిగే నాథుడే లేడని విచ్చలవిడిగా భూములను కాజేశారు. కాగా ఆ కబ్జాచేసినటువంటి నేతలే ద్వితీయ శ్రేణి నాటి బిఆర్ఎస్ నాయకులు మళ్లీ ఊసరవెల్లిగా రంగులు మార్చి పార్టీ జెండాను మార్చి నాటి బిఆర్ఎస్‌లో ఎమ్మెల్యేల చుట్టు ఉన్న వాళ్లు మళ్లీ కాంగ్రెస్ ఎమ్మెల్యేల చుట్టు మళ్లీ వారే ప్రత్యక్షమవుతుండటంతో ఓరుగల్లు ప్రలు విస్తుపోతున్నారు. హైడ్రా లాంటి సంస్థ ఓరుగల్లుకు వస్తే బాగుంటుందని వందల కోట్ల రూపాయల విలువైన భూములను కాపాడవచ్చుని కొందరు ప్రైవేటు భూములను సైతం ఆక్రమించిన వారికి న్యాయం జరుగుతుందని ఓరుగల్లు ప్రజలు భావిస్తున్నారు. నేడు హైడ్రా సంస్థకు కమీషనర్‌గా నియమితులైన రంగనాథ్ గతంలో ఓరుగల్లు పోలీస్ కమీషనర్‌గా పనిచేసి కబ్జాదారుల గుండెల్లో రైల్లు పరుగెత్తించాడు. రాజకీయాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా ప్రతి సామాన్యుడు నేరుగా, నాడు ఓరుగల్లు సీపీగా ఉన్న రంగనాథ్‌కి సమస్యను వివరిస్తే వెంటనే దర్యాప్తు జరిపి న్యాయం చేసేవాడని ఒక మంచి పోలీస్ అధికారి అని కమీషనర్ రంగనాథ్‌కు ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో వీరాభిమానులు ఉన్న విషయం తెలిసిందే. కాగా బదిలీపై వెళ్లి డీఐజీగా ప్రమోషన్ పొందిన రంగనాథ్‌ని హైడ్రాకు కమీషనర్‌గా నియమించడం భూకబ్జాదారులకు అక్రమ నిర్మాణ దారులకు దడ పుట్టిస్తుంది. కాగా త్వరలోనే ఓరుగల్లు నగరంతో పాటు వరంగల్ జిల్లాలోని ముఖ్యంగా పరకాల, వర్ధన్నపేట, వరంగల్ తూర్పు, వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట పరకాల నియోజకవర్గాల్లో భూ ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలు అధిక సంఖ్యలో జరిగాయని సామాన్య ప్రజలు అధికారులకు విన్నవించినా ఫలితం కానరాలేదని విచారం వ్యక్తం చేస్తున్న నేపథ్యంలోనే ఈ హైడ్రా హల్‌చల్ చేయడం కాస్త ప్రజలకు సంతోషాన్ని ఇస్తుందని ఓరుగల్లు ప్రజలు అంటున్నారు. హైడ్రాలాంటి సంస్థను ఓరుగల్లుకు త్వరలోనే ఏర్పాటు చేస్తామని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి శుక్రవారం హన్మకొండలో జరిగిన ఓ అధికారిక కార్యక్రమంలో ప్రకటించడం ఇందుకు ఆద్యం పోసింది. హైడ్రా పేరువింటేనే భూకబ్జాదారుల్లో వనుకు మొదలవుతుంది. కాని ఏదేమైనా హైడ్రా సంస్థను ఓరుగల్లులో ఏర్పాటు చేయాలని అక్రమ నిర్మాణాలను కూల్చాలని కబ్జాకు గురైన భూములను కాపాడాలని ఓరుగల్లు ఉమ్మడి జిల్లా ప్రజలు రాష్ట్ర ప్రభుత్వాన్ని సీఎం రేవంత్‌రెడ్డిని కోరుతున్నారు.

## అక్రమాలకు పాల్పడితేనే గతంలో సస్పెండ్ ?

మొదటి పేజీ తరువాయి

ఏఈ అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు ములుగు డీఈ నాగేశ్వర్ రావు 20 మెమాలు ఇచ్చాడు. ఒక ఏఈ స్థాయి అధికారిపై చర్యలు తీసుకునే అధికారం ఎస్.ఈ కి మాత్రమే ఉంటుంది. రూ. 9 కోట్ల మెటీరియల్ గోల్ మాల్ విషయంలో ఏఈ వేణు కుమార్‌పై చర్యలు తీసుకోవడంలో ఎస్.ఈ ముందుకు రాకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. కొత్తగూడెం సౌత్ నుండి ఏఈగా చర్ల మండలానికి బదిలీపై వచ్చాడు. అక్కడ ఏజిఎల్ కరంటు 24 ఉంటున్నందున ఏజీఎల్ విద్యుత్ లైన్ అనధికారికంగా రైతులకు అమ్ముకున్నాడు. కొన్ని ట్రాన్స్‌ఫార్మర్లు, కొంత మెటీరియల్‌ను ఆంధ్రప్రదేశ్ ఈపీడిసిఎల్ నుండి తీసుకువచ్చి చర్లలో రైతుల నుండి డబ్బులు వసూలు చేసి అనధికారికంగా 24 గంటల వ్యవసాయ లైన్ వేయడం జరిగింది. ఇంతా వ్యవహారం చేసిన ఏఈని గతంలో అతన్ని విధుల నుండి తొలగించారు. విచారణ పెండింగ్ లో ఉన్నట్లు సమాచారం. మేడారానికి సంబందించిన ఇనీషియల్ అకౌంట్స్ క్లోజ్ చేయకపోవడం, 95 వర్క్ ఆర్డర్లు క్లోజ్ చేయకపోవడంతో విద్యుత్ శాఖకు రూ. 9 కోట్ల 20 లక్షల నష్టం జరిగింది. చర్ల ప్రాంతంలో అనధికారికంగా విద్యుత్ లైన్ వేసిన సదరు అధికారి అక్రమంగా లక్షలాది రూపాయలు దండుకున్నట్లు సమాచారం. ఇనీషియల్ అకౌంట్‌లు, వర్క ఆర్డర్లు క్లోజ్ చేయకుండా మేడారంలో పనులు చేసిన కాంట్రాక్టర్‌కు బిల్లు ఎలా చెల్లించారు. అసలు చెల్లించారా లేక వర్క్ ఆర్డర్లు క్లోజ్ చేయలేదని బిల్లులు నిలిపి వేశారా? అనేది అధికారులు వెల్లిడించాల్సి ఉంది. విద్యుత్ లైన్ ఏర్పాటు చేసే సమయంలో పోల్ టూ పోల్ 40 మీటర్ల దూరం ఉండాలి, కానీ కాంట్రాక్టర్ 60 మీటర్ల దూరం ఉండటంతో కొన్ని పోల్స్ మిగిలితే ఆ విద్యుత్ స్తంబాలను కాంట్రాక్టర్, ఏఈతో కుమ్మక్కై అమ్ముకుంటారు. అనధికారికంగా వేసిన విద్యుత్ లైన్‌కు ఎలాంటి క్వాలిటీ కంట్రోల్ వెరిఫై ఉండదు. రైతులకు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు అయితే, కాంట్రాక్టర్ కార్మికులతో విద్యుత్ లైన్ ఏర్పాటు చేయడం, గద్దె నిర్మాణం చేయాల్సి ఉంటుంది. అయితే రైతుల నిస్సహాయతను ఆసరాగా చేసుకొని అన్ని పనులు రైతుల చేతనే చేయించి కాంట్రాక్టర్‌కు డబ్బులు చెల్లిస్తారు. అయితే ఇలాంటి తతంగం తాడ్వాయి మండలంలో ఎన్నో జరిగినట్లు సమాచారం. ఇదిలా ఉంటే ఇలాంటి అవినీతి అధికారులను ఆపరేషన్‌కు వేయకూడదనే నిబంధనలు ఉన్నప్పటికీ మంచి ఆదాయం వచ్చే మేడారం జాతరకు (తాడ్వాయి మండలం) ఏఈగా నియమించారు. ఇదే మంచి అవకాశమని సంబంధిత ఏఈ తన ఇష్టానుసారం చేస్తున్నట్లు తెలిసింది. ఇక మేడారం జాతరలో అనేక అక్రమాలకు పాల్పడుతూ తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఇంత జరుగుతున్న బాధ్యులైన ఏఈ వేణు కుమార్ విషయంలో అధికారులు చర్యలు తీసుకోకపోవడం ఎంత వరకు సమంజసమని పలువురు ప్రశ్నిస్తున్నారు. అధికారులు అతనిపై చర్యలకు ఎందుకు వెనుకడుగు వేస్తున్నారు.

# పశుగణనను పకడ్బందీగా చేపట్టాలి



అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

ఖమ్మం, ఆగస్టు 23, ప్రభాతవార్త:

జిల్లాలో పశుగణనను పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ అన్నారు. 21వ జాతీయ పశుగణనను పురస్కరించుకొని శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 21వ అఖిల భారత పశుగణన 1 సెప్టెంబర్ 2024 నుండి డిసెంబర్ 2024 వరకు చేపట్టి పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 589 గ్రామ పంచాయితీలలో, 4 పట్టణ ప్రాంతాలు కలిపి మొత్తం 999 ఆవాస ప్రాంతాల్లో సమగ్ర పశుగణన చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఇందుకు గాను 380 రెవెన్యూ గ్రామాలకు 150 మంది ఎన్యుమరేటర్లు, 40మంది సూపర్‌వైజర్లను నియమించినట్లు ఆయన అన్నారు. పశుగణన ఎంతో కీలకమైనదని, సమన్వయంతో ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించి, డిజిటల్ రూపంలో నిక్షిప్తం చేయాలన్నారు. పశువుల గణన సరైన ప్రణాళిక, పశు సంక్షేమ కార్యక్రమాలను రూపొందించడానికి ఈ రంగంలో మరింత అభివృద్ధిని సాధించడానికి ఈ ప్రధాన సమాచారం మూలమని అన్నారు. దీని వలన పూర్తిస్థాయిలో వ్యాధి నిరోధక టీకాలు, పశువులకు సంబంధించిన మందులు ప్రభుత్వం సరఫరా చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. అలాగే పాడి రైతులకు సంక్షేమ పథకాలు అమలు చేయడానికి ప్రభుత్వానికి ఖచ్చితమైన అవగాహన కల్గుతుందన్నారు. శిక్షణను సద్వినియోగం చేసుకొని పశుగణన ప్రక్రియ సమర్ధవంతంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధకశాఖ సంయుక్త సంచాలకులు డా.బి.వేణుమనోహరరావు మాట్లాడుతూ చివరి పశుగణన అంటే 20వ పశుగణన 2019లో నిర్వహించినట్లు, వచ్చే సెప్టెంబర్ నుండి 21వ పశుగణన చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి పశువులు, గొర్రెలు, మేకలు, కోళ్లు, కుక్కలు, ఇతర పశువుల వివరాలను సేకరిస్తారని తెలిపారు. పాడి రైతులు, గొర్రెలు, మేకల పెంపకందారులు ఎన్యుమరేటర్లకు వివరాలు తెలియజేసి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి డా.సుబ్బారావు, పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా డేటా సేకరణ, పశుజాతులు, గణనపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అధికారులు, డా.రాధాకిషన్, డా.శ్రీరమణి, డా.అరుణ, డా.రాజు, పశువైద్యులు, ఎన్యుమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## సబ్ కే సాత్... సబ్ వికాస్ విధానాన్ని మార్చుకున్న బిజెపి

హన్మకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త:

మహిళలకు న్యాయం చేస్తాం. సబ్‌కే సాత్... సబ్ వికాస్ అని ప్రకటించిన కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఇప్పుడు తమ నినాదాలన్ని మార్చుకొని మాతో ఎవరుంటే... మేము వారితో ఉంటాం.. అని కొత్త విధానాన్ని బిజెపి అమలు చేస్తున్నదని సిపిఐ జాతీయ కార్యదర్శి డా.కే.నారాయణ అన్నారు. అందులో భాగంగానే బిజెపి వ్యతిరేక పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలకు లక్ష్యంగా చేసుకొని గవర్నరల్లతో పరిపాలిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేత నామినేట్ చేయబడిన గవర్నర్ ప్రజల చేత ఎన్నుకోబడిన కర్నాటక ముఖ్యమంత్రిని ప్రాసిక్యూటర్ చేసేందుకు అనుమతించడం అందుకు నిదర్శనమని విమర్శించారు. మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ విధానం రాజ్యంగానికి, ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. హన్మకొండలో జరుగుతున్న సిపిఐ తెలంగాణ రాష్ట్ర సమితి నిర్మాణ సమావేశాలు సందర్భంగా శుక్రవారం హరిత హోటల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిపిఐ జాతీయ కార్యదర్శి మాజీ ఎంపి సయ్యద్, అజీజ్‌పాషా, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, కార్యదర్శి వర్గ సబ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, తక్కళ్లపల్లి శ్రీనివాస్, పశ్య పద్మ, కలవేణి శంకర్, ఎం.బాలనరసింహా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. విజయసారథి, హన్మకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతిలో కలిసి డాక్టర్ నారాయణలు మాట్లాడారు. కలకత్తాలో వైద్యురాలిపై అత్యాచారం, హత్య సంఘటనను సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకోవడాన్ని డాక్టర్ నారాయణ స్వాగతించారన్నారు. ఈ సంఘటన వైద్యురాలి హత్యకు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ దోషిగా నైతిక బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు.

## గంజాయి మత్తులో యువత

మొదటి పేజీ తరువాయి

పైగా ఈ ప్రాంతంలోని కొందరు విక్రయిదారులుగా మారి స్థానికంగా ఉన్న యువతకు గంజాయిని మరింత చేరువ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఏజెన్సీలోని యువత గంజాయిన మత్తులో మితిమీరిన వేగంతో వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు గురవుతున్నట్టు స్థానికుల అభిప్రాయం గంజాయి అలివాటుపడి పడదోవ పడుతున్న యువత తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇవ్వాలని పలువురు కోరుతున్నారు.

**నిఘా పెట్టాము: వెంకటాపురం సీఐ బండారు కుమార్**



యువత గంజాయి విక్రయిస్తుండడం సేవించడంపై నిఘా ఏర్పాటు చేసిఒ సమాచారం సేకరిస్తున్నాం. గంజాయి రవాణా చేస్తున్నప్పుడు గాని, సేవిస్తున్నప్పుడు గాని పట్టుపడితే కఠిన చర్యలు తీసుకుంటాం. ఒకసారి పట్టుబడితే పీడీ యాక్ట్ కేసు నమోదు చేస్తాం. గంజాయి అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దు. తాగిన మైకంలో గొడవలు పెట్టుకుని క్రిమినల్ కేసులు నమోదు అయితే చేజేతులారా జీవితం నాశానం చేసుకున్న వాళ్ళు అవుతారు.

## అసాంఘీకశక్తుల సమాచారం అందించాలి

- మహిళలపట్ల జాగ్రత్తగా వ్యవహరించాలి
- మణుగూరు ఆటోడ్రైవర్ల అవగాహన సదస్సులో డీఎస్పీ రవీందర్‌రెడ్డి



మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 23 :

అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు అందజేయాలని మణుగూరు డీఎస్పీ వి.రవీందర్‌రెడ్డి అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఆటోడ్రైవర్లకు నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. ప్రతిఒక్క ఆటోడ్రైవరు ట్రాఫిక్ నియమనిబంధనలు ఖచ్చితంగా పాటించాలన్నారు. సమాజం బాగుండాలంటే అందరూ తమవంతు పాత్ర పోషించాలని అన్నారు. ప్రతిఒక్క ఆటోడ్రైవరు క్రమశిక్షణతో ఉండాలని, రోడ్లపై ఆటోలు పెట్టి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఆటోలు సీరియల్ పెట్టుకోవాలని, ఆటోలో ప్రయాణించే మహిళలపట్ల జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. తొలుత పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఆటోడ్రైవర్లకు ట్రాఫిక్ నియమనిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీఐ సతీష్‌కుమార్, ఎస్సై మేడా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వరద భాధితులకు కాంగ్రెస్ నేత సాయం

*గూడూరు, ఆగస్టు 23, ప్రభాతవార్త*

వయనాడ్ వరద భాధితులకు మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు బుడిగె సతీష్‌గౌడ్ తన వంతు సాయమందించారు. ఈమేరకు శుక్రవారం రాష్ట్ర స్త్రీశిశు సంక్షేమ, పంచాయతిరాజ్‌శాఖ మంత్రి డాక్టర్ ధనసరి సీతక్కను ములుగులో కలిసి రూ.50వేల చెక్కు అందజేసారు. రాజకీయంగా చురుకైన పాత్ర పోషిస్తూనే మరోవైపు సామాజిక కార్యక్రమాల్లో కూడా సతీష్‌గౌడ్ తనదైన గుర్తింపును తెచ్చుకుంటున్నాడు. గ్రామంలో నేత్ర స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసి వైద్య, ఆరోగ్య పరంగా ఆపదలో ఉన్నవారిని ఆర్థికంగా ఆదుకుంటున్నారు. గతంలో ములుగు జిల్లాలో వరద ముంపుకు గురైన భాధిత కుటుంబాలకు కూడా సతీష్ ఆధ్వర్యంలో సహాయ సహకారాలు అందించిన విషయం తెలిసిందే. ఆయన మిత్రులతో కలిసి సేకరించిన సరుకులను అప్పట్లో ఎమ్మెల్యేగా ఉన్న సీతక్క చేతుల మీదుగానే వరదభాధితులకు అందించారు. కాగా ఇప్పుడు వయనాడ్ వరద



భాధితులకు కూడా తన వంతు సాయాన్ని మళ్లీ సీతక్క చేతుల మీదుగానే అందివ్వడం విశేషం.

# డెంగ్యూ జ్వరం పట్ల అప్రమత్తంగా ఉండాలి

### పబ్లిక్ హెల్త్ స్పెషలిస్టు మోహన్‌నాయక్

*కేసముద్రం, ఆగస్టు 23, ప్రభాతవార్త*



ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులకు సంబంధించి ప్రధానంగా దోమల ద్వారా వ్యాప్తి చెందే డెంగ్యూ జ్వరం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కేసముద్రం మండలానికి చెందిన పబ్లిక్ హెల్త్ స్పెషలిస్టు డాక్టర్ బి మోహన్‌నాయక్ కోరారు. డెంగ్యూ కారణాలు, లక్షణాలు, నివారణ చర్యల గురించి ఆయన 'ప్రభాతవార్త'కు వివరించారు. డెంగ్యూ జ్వరమనేది దోమల ద్వారా సంక్రమించి మనిషిని బాధాకరమైన, శారీరకంగా బలహీన పరచేదని అన్నారు. ఇది ఈడిస్ ఈజిప్టి దోమ కాటు ద్వారా వ్యాప్తి చెందుతుందని, అధిక జ్వరం, దుద్దుర్లు, తలనొప్పి, కండరాలు, కీళ్ల నొప్పి దీని లక్షణాలన్నారు. కొన్ని సివియర్ కేసుల్లో రక్తస్రావం కూడా కనిపిస్తుందన్నారు. దగ్గరి సంబంధంగా గల నాలుగు వైరస్‌లలో ఏదైనా ఒకదాని నుండి డెంగ్యూ జ్వరం వస్తుందని, ఈ వైరస్‌లు వెస్ట్ నైల్ ఇన్ఫెక్షన్, ఎల్లో ఫీవర్‌కి కారణమయ్యేవన్నారు. డెంగ్యూ జ్వరం లక్షణాలు పది రోజుల వరకు ఉంటాయన్నారు. కొన్నిసార్లు డెంగ్యూ జ్వరం లక్షణాలు తేలికపాటి లక్షణాలతో కూడా ఉంటుందన్నారు. ఒకోసారి తీవ్రమైన సమస్యలను అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందని, అధిక జ్వరంతో పాటు రక్త నాళాలు దెబ్బతినడం, ముక్కు, చిగుళ్ల నుండి రక్తస్రావం, కాలేయం పెద్దదిగా మారడం వంటి లక్షణాలు ఉంటాయని తెలిపారు. ఇదే డిఎస్ఎస్‌గా మారే ప్రమాదం ఉంటుందన్నారు. గర్భిణీ స్త్రీలు కూడా ఈ జ్వరం బారిన పడే అవకాశముందన్నారు. డెంగ్యూ బారిన పడిన వారు వివిధ రక్త పరీక్షల ద్వారా జ్వర తీవ్రతను గుర్తించ వచ్చని, దానికి అనుగుణంగా చికిత్స తీసుకోవాలని సూచించారు. అయితే డెంగ్యూ ఇన్ఫెక్షన్ చికిత్సకు నిర్థిష్టమైన ఔషధం లేదని, డెంగ్యూ జ్వరం ఉన్నట్లు గుర్తిస్తే తగిన విశ్రాంతి తీసుకోవాలని, పుష్కలంగా ద్రవాలు తాగాలన్నారు. ఎవైనా ఇబ్బందికర లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలన్నారు. వైద్యుడి సలహా లేకుండా స్వంతంగా మందులు వాడొద్దన్నారు. దోమల కాటు బారిన పడకుండా రక్షించుకోగలిగితే డెంగ్యూలాంటి జ్వరాల బారిన పడే అవకాశం ఉండదని, ప్రజలందరు ఈ దిశగా అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ మోహన్‌నాయక్ కోరారు.

## జెవివి అధ్యక్షుడిగా సాంబయ్య

*కొత్తగూడ ఆగస్టు 23 ప్రభాతవార్త*





జన విజ్ఞాన వేదిక మండల కమిటీ సమావేశమును మండల కేంద్రంలోని గిరిజన బాలుర సంక్షేమ స్పోర్ట్స్ ఆడిటోరియంలో జనవిజ్ఞాన జిల్లా అధ్యక్ష ప్రధాన దర్శులు తడికమల్ల బ్రహమ్మం,లింగంపల్లి దయానందం ఆధ్వర్యంలో నిర్వహించి,వి వి మండల అధ్యక్షులు గా పులుసం సాంబ య్య,ప్రధానక్యాదర్శి గా దూపటి సుధాకర్,కోశాధికారి గా వాసం వీరస్వావి ు,గౌరవ అధ్యక్షులు డి.లక్ష్మినారాయణ,చెకుముకి కన్వీనర్ గా సువర్ణపాక సుబ్బారావు,తోలెం సరస్వతి,సమతా,కన్వీనపర్ గా గుమ్మడి లలిత లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఛలో సూర్యాపేట గద్దర్ గాన స్మరణ సభ పోస్టర్ ఆవిష్కరణ

*తిరుమలగిరి ప్రభాతవార్త:*

ఈనెల 28న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శుభమస్తు ఫంక్షన్ హాల్‌లో జరుగబోయే గద్దర్ గాన స్మరణ సభ పోస్టర్‌ను మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో గాయకుడు గిలకత్తుల రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. బహుజన యుద్ధ నౌక డాక్టర్ ఏపూరి సోమన్న ఆధ్వర్యంలో గద్దర్ గాన స్మరణ సభ నిర్వహిస్తున్నమని గద్దర్ గాన స్మరణ సభను అధిక సంఖ్యలో గద్దర్ అన్న అభిమానునులు, కళాకారులు, ఉద్యమకారులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరారు.

## తోపుడు బండ్లను పక్కకు పెట్టించిన పోలీసులు

*గూడూరు, ఆగస్టు 23, ప్రభాతవార్త*



పట్టణంలోని బస్టాండ్ సెంటర్ వద్ద ఉన్న కొమురంభీం విగ్రహం పరిసరాల్లో రోడ్డుపైకి వచ్చే విధంగా కూరగాయలు, పండ్ల విక్రయదారులు పెట్టిన తోపుడు బండ్లను శుక్రవారం పోలీసులు పక్కకు పెట్టించారు. తోపుడు బండ్లు, ఆటోలు రోడ్డుపై అడ్డదిడ్డంగా పెట్టడంతో ట్రాఫిక్ సమస్యలు ఏర్పడడమే కాకుండా అక్కడి దుకాణదారులకు, ప్రజలకు ఇబ్బందులు కలుతున్నాయని గుర్తించిన పోలీసులు ఈ చర్యలకు ఉపక్రమించారు. బస్టాండ్ ఔట్‌గేట్, ఇన్‌గేట్ వద్ద వాహనాలను కూడా అస్తవ్యస్తంగా పార్క్ చేసి ఉంచుతున్న దానిపై కూడా పోలీసులు ధృష్టి సారించారు. ఈమేరకు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు అక్కడికి చేరుకొని తోపుడు బండ్లపై పండ్లు, కూరగాయలు అమ్ముతున్న వ్యాపారులను హెచ్చరించి రోడ్డుకు దూరంగా పెట్టించారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా రోడ్లపైకి బండ్లు తెచ్చి పెట్టవద్దని, ఆటోలు కూడా రోడ్లపైన అడ్డదిడ్డంగా నిలపవద్దని ఎస్ఐ ఆదేశించారు. అయితే కొద్ది రోజుల పాటు ఈ వ్యవహారంపై పోలీసులు నిరంతర ధృష్టి సారిస్తే తప్ప ఫలితం ఉండబోదని స్థానికులు అంటున్నారు.




## వృద్ధురాలికి వినికిడి యంత్రం అందజేత

*గంగారం, ఆగస్టు 23, ప్రభాతవార్త*



మండలంలోని పెద్ద ఎల్లాపురం గ్రామానికి చెందిన వృద్ధురాలు గుండగాని ఐలమ్మకు కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు వినికిడి యంత్రం అందజేసారు. ఐలమ్మ వినికిడి లోపంతో భాధపడుతున్న విషయాన్ని ఆ గ్రామ నాయకుల ద్వారా తెలుసుకున్న తాను రాష్ట్ర పంచాయత్‌రాజ్‌శాఖ మంత్రి సీతక్క సహకారంతో ఆ వృద్ధురాలికి వినికిడి యంత్రం అందజేయడం జరిగిందని జాడి వెంకటేశ్వర్లు తెలిపారు. కాంగ్రెస్‌పార్టీ తన కార్యకర్తలకు ఏ అవసరం వచ్చినా తల్లిలా కాపాడుకుంటుందన్నారు. కార్యక్రమంలో పార్టీ మండలశాఖ కార్యదర్శి రాదారపు కొమురయ్యతో పాటు గుండగాని శ్రీధర్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనవిజ్ఞాన వేదిక నూతన కార్యవర్గ ఎన్నిక

*గూడూరు, ఆగస్టు 23, ప్రభాతవార్త*





జన విజ్ఞాన వేదిక గూడూరు మండలశాఖ నూతన కార్యవర్గ ఎన్నికను శుక్రవారం నిర్వహించారు. వివిధ పాఠశాలల్లో పని చేసే ఉపాధ్యాయులను ఈ కమిటీలో నియమించారు. జెవివి అధ్యక్షుడుగా హరిశంకర్, ప్రధాన కార్యదర్శిగా చాపల సంపత్, ఉపాధ్యక్షులుగా రాకేష్‌శర్మ, స్రవంతి, నవిత, లక్షపతి, సునిత, మంగీలాల్, కార్యదర్శులుగా అరుణ, పూల్‌సింగ్, లాలు, పరుశురాం, స్వరూప, ఎడ్యుకేషన్, హెల్త్ కన్వీనర్లుగా సయ్యద్ ఆలీ, శ్రీలత, సైన్స్ కమ్యూనికేటర్‌గా బి రమేష్, ఎన్విరాన్‌మెంట్ కన్వీనర్‌గా సునిత, చెకుముకి కన్వీనర్‌గా డి అనిల్, ఆడిట్ కన్వీనర్‌గా ఎ ధర్మా, సమత కన్వీనర్‌గా అనిత, గౌరవాధ్యక్షుడిగా జిజెసి ప్రిన్సిపాల్ పరుశురాంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

## ఉపాధ్యాయులకు అండగా పిఆర్‌టియు

*కేసముద్రం, ఆగస్టు 23, ప్రభాతవార్త*



పిఆర్‌టియు టిఎస్ సంఘం ఉపాధ్యాయులకు అండగా నిలబడు తుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సంక బద్రినారాయణ అన్నారు. సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని పలు పాఠశాలలను స్థానిక సంఘ ప్రతినిధులతో కలిసి ఆయన సందర్శించారు. రాష్ట్రంలోనే అతిపెద్ద సభ్యత్వం కలిగిన సంఘంగా తమ పిఆర్‌టియుటిఎస్ ఉందన్నారు. జిఓనం 317 ద్వారా నష్టపోయిన ప్రతి ఉపాధ్యాయుడికి తమ సంఘం అండగా నిలిచిందన్నారు. ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యల పరిష్కారానికి కూడా సంఘం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు బీరం జనార్ధన్‌రెడ్డి, గోపాల శ్రీధర్‌లతో పాటు రాపోలు యాకయ్య, సూరం భాస్కర్‌రెడ్డి, భాస్కర్, రఫీ, హరికృష్ణ, రవి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

# ఓటరు జాబితాపై ఇంటింటా సర్వే నిర్వహించాలి

**-నాయబ్ తాసీల్దార్, మాస్టర్ ట్రైనర్ మార్క రామ్మోహన్**

కాటారం, ఆగష్టు 23, ప్రభాతవార్త

ఓటరు జాబితాపై ఇంటింటా సర్వే నిర్వహించాలని కాటారం నాయబ్ తహశీల్దార్, మాస్టర్ ట్రైనర్ మార్క రామ్మోహన్ గౌడ్ తెలిపారు. శుక్రవారం కాటారం మండలకేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో బూత్ స్థాయి అధికారుల సమావేశాన్ని నిర్వహించారు. ఓటు హక్కులో ఎలాంటి తప్పులు ఉన్న వాటిని ఫారం-8 ద్వారా సరి చేయాలని, ఓటరు




జాబితాలో ఎవరైనా చనిపోయినా వారిని గుర్తించి ఫారం-7 నమోదు చేయాలని, 01.01.2025 వరకు 18సంవత్సరాలు నిండిన వారినీ గుర్తించి నూతన ఫారం-6 నమోవు చేయాలని, బిఎల్ఓ ఆప్‌పై అవగాహన కలిగి ఉండాలని సమావేశంలో శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయబ్ తాసీల్దార్, మాస్టర్ ట్రైనర్ మార్క రామ్మోహన్ గౌడ్, బూత్ స్థాయి అధికారులు, సూపర్ వైజర్లు, సీనీయర్ సహాయకులు, మండల గిర్ధావర్‌లు, జూనియర్ సహాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన ఉండాలి

**-కాటారం పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ మౌనిక**

కాటారం, ఆగష్టు 23, ప్రభాతవార్త



కాటారం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల అన్ని గ్రామాల్లో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాలు నిర్వహించారు. గారెపల్లిలో, చింతకాని క్రాస్ వద్ద శానిటేషన్ మరియు ఫ్రైడే డ్రైడే నిర్వహించారు. నీటి గుంటలను గుర్తించి వాటిలో ఆయిల్ బాల్స్ మరియు బ్లీచింగ్ పౌడర్ పైరత్ఇన్ స్ప్రే చేశారు. ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల డ్రైడే ఫ్రైడే పట్ల అవగాహన కల్పించారు. గంగారం మోడల్ స్కూల్లో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. పిల్లలకు ఉచిత వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. జ్వర పరీక్షలు కూడా నిర్వహించారు. మందులు ఇచ్చి పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రత గురించి మరియు పర్సనల్ హైజిన్ గురించి హ్యాండ్ వాష్ గురించి తెలియజేశారు. వంటశాలను మరియు శానిటేషన్ పర్యవేక్షించారు. ప్రజలకు దోమలు కుట్టకుండా, పుట్టకుండా చూసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మౌనిక, జిల్లా ఎపిడమిక్ టీం సభ్ యూనిట్ ఆఫీసర్ టి రమేష్ కుమార్, టీ పరమేశ్వర్, హెల్త్ అసిస్టెంట్ కాపర్తి రాజు, టీ సమ్మయ్య, కాటారం గ్రామపంచాయతీ సెక్రటరీ షకీర్ ఖాన్, కారోబర్ శ్రీనివాస్, బ్రహ్మం, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. ఉచిత వైద్య ఆరోగ్య శిబిరంలో ఎంఎల్‌హెచ్‌పీ డాక్టరన సుమన్, మనోరమ, ఏఎన్ఎం, ఆశాలు రజిత, రాజేశ్వరి, పద్మ, సమ్మక్క పాల్గొన్నారు.

## పామాయిల్, పత్తి చేను ధ్వంసం

**-రూ.3.50 లక్షల ఆస్తి నష్టం**

**-పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన బాధిత రైతు**

చిట్యాల, ఆగష్టు 23, ప్రభాతవార్త



మండలంలోని దూత్‌పల్లి గ్రామానికి చెందిన రైతు అంకేశ్వరపు నరసయ్య వ్యవసాయ భూమిలోని పత్తి పంటతోపాటు, పామాయిల్ తోటను అదే గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు అక్రమంగా పంటలు ధ్వంసం చేసినట్లు శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. బాధితుడు నరసయ్య తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి..తనకు గ్రామ శివారులో వ్యవసాయ భూమి ఉందని చెప్పాడు. గీత 30 ఏళ్లుగా భూమిని సాగుచేసుకుంటూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్నట్లు పేర్కొన్నాడు.గత ఏడాది తన వ్యవసాయ భూమిలో సుమారు 40 పామాయిల్ మొక్కలను నాటినట్లు తెలిపారు. పామాయిల్ తో పాటు అంతర పంటగా పత్తిని సాగు చేయడం జరిగిందన్నారు. ఈ క్రమంలో గురువారం అదే గ్రామానికి చెందిన అంకేశ్వరపు భరత్, వరమ్మ, మల్లేష్, రాజులు కలిసి గ్రామానికి చెందిన లక్కాకుల తిరుపతికి చెందిన కల్టివేటర్‌తో పంటను దున్నీ ధ్వంసం చేసినట్లు చెప్పారు. ట్రాక్టర్ నెంబర్ టిఎస్25ఈ 6071 డ్రైవర్ నన్నవేణి సురేష్‌తో ధ్వంసం చేయించినట్లు చెప్పాడు. పంట ధ్వంసంతో తనకు రూ. 3.50 లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు బాధిత రైతు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

## ఆదివాసి ఎరుకల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా దుగ్యాల రాము

కాళేశ్వరం, ఆగష్టు 23, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆదివాసి ఎరుకల సంఘం ఉపాధ్యక్షుడిగా దుగ్యాల రామును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు కేతిరి సుభాష్ తెలిపారు. శుక్రవారం కాళేశ్వరంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకొని దుగ్యాల రామును ఎన్నుకున్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ..ఆదివాసి ఎరుకల సంఘమును గ్రామ గ్రామాన కమిటీలు వేసి ఎరుకల కులస్తులను అభివృద్ధి చేయడంకు రాము కృషి చేయాలని కోరారు. అలాగే ఎరుకల కులస్తులను అగ్రవర్ణాల కులస్తులు ప్రతి గ్రామాన తొక్కాలని చూస్తూన్నారని ఆరోపించారు. ఎక్కడైనా ఎరుకల కులస్థులకు అవమానం జరిగి ఎస్సీ,ఎస్టీ కేసులు పెడితే రాజకీయ నాయకుల అండదండలతో ప్రజలను బెదిరించి కేసు వాపసు చేసుకునేటట్టు చేస్తున్నారన్నారు. అనంతరం సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సమావేశంలో ముఖ్య అతిధిగా మంచిర్యాల జిల్లా దుగ్యాల బాపు, జిల్లా యూత్ అధ్యక్షులు అంగిడి ప్రశాంత్, మహారాష్ట్ర గడిచిరోలి జిల్లా సిరొంచ మండలం ఎరుకల సంఘం అధ్యక్షులు నగేష్, మహాదేవపూర్ మండలం అధ్యక్షులు శ్రీరాముల పోషాలు, కోశాధికారి సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షులు కుర్ర రవి, నాయకులు కేతిరి బాపురావు, అంగిడి సుధాకర్, రాజమౌళి, భిక్షపతి, దేవరకొండ నాగరాజు, శ్రీరాముల సమ్మన్న, నాగరాజు, అనిల్ సమీర్ దుగ్యాల సందీప్ ఉన్నారు.

## చలివాగు నుండి యదేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా

**-పట్టించుకోని సంబంధిత అధికారులు**

చిట్యాల, ఆగష్టు 23, ప్రభాతవార్త



మండలంలోని నవాబుపేట గ్రామ శివారు చలివాగు నుండి అక్రమ ఇసుక రవాణా జోరుగా సాగుతుంది. అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం అక్రమ ఇసుక రవాణా నిత్యం కొనసాగుతుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం మధ్యాహ్నం నుండి గ్రామానికి చెందిన దేవునూరి నితిన్, సాయికృషలకు చెందిన ట్రాక్టర్లు చలివాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తూ కృప ఫ్లైయాష్ ఇండస్ట్రీలో దిగుమతి చేశారు. అయితతే అక్రమంగా ఇసుక తరలిస్తున్న వ్యాపారస్తులు ఓ కాంగ్రెస్ నాయకుడి పేరు వాడుకుంటూ, ఇతరులకు ఇసుక తరలించడం విమర్శలకు తావిస్తుంది. చలివాగు నీటి నుండి ట్రక్టర్‌కు ప్రత్యేకంగా బకెట్ అమర్చి అక్రమ ఇసుక రవాణాను కొనసాగిస్తున్నారని గ్రామస్తులు తెలిపారు. జిల్లా స్థాయి అధికారులు అక్రమ ఇసుక రవాణాను నియంత్రించాలని గొంతేత్తి ప్రకటనలు జారీ చేసినప్పటికి నియంత్రించడంలో మండల స్థాయి అధికారులు వైఫల్యాలు చెందుతున్నారు. అక్రమ ఇసుక వ్యాపారం కోసం ట్రాక్టర్ల యజమానులు ఒక్కో అధికారికి రూ పదివేల చొప్పున ట్రాక్టర్‌కు నెలకుసరి ముడుపులు పుచ్చుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. పోలీస్ అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినప్పటికి ఫలితం లేకుండా పోతుందని గ్రామస్తులు తెలిపారు. సంబందిత అధికారులు అక్రమ ఇసుక రవాణపై ఉదాసీన లేకుండా, అక్రమ వ్యాపారంపై ఉక్కుపాదం మోపితే నియంత్రించడం సాధ్యమేనని ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు చెబుతున్నారు. మండల కేంద్రం నుండి పట్టపగలే అక్రమంగా ట్రాక్టర్‌లో ఇసుక తరలించడంపై మండల ప్రజలు అవాక్కు అవుతున్నారు. బరితెగించ అక్రమ ఇసుక వ్యాపారం చేస్తున్న ట్రాకర్ల యజమానులపై కఠిన శిక్షలు అమలు పరచాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.




కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం

## రైతు ఆత్మహత్యలపై విచారణ

కాటారం, ఆగష్టు 23, ప్రభాతవార్త



కాటారం మండలంలో జరిగిన రైతు ఆత్మహత్యలపై శుక్రవారం భూపాలపల్లి ఆర్డీఓ మంగిలాల్ క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టారు. కాటారం మండలంలో 8మంది రైతు ఆత్మహత్యలు చేసుకోగా వారి వివరాలను క్షేత్ర స్థాయిలోకి వెళ్లి అడిగి తెలుసుకున్నారు. వారితో పాటు కాటారం తహశీల్దార్ ఎ.నాగరాజు, కాటారం ఎస్సై మ్యాక అభినవ్, గిర్ధావర్ వెంకన్న, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## అక్రమ కలప పట్టివేత

కాటారం, ఆగష్టు 23, ప్రభాతవార్త



కాటారం మండలంలో అక్రమంగా తరలిస్తున్న కలపను శుక్రవారం పట్టుకున్నట్లు కాటారం అటవీ శాఖ రేంజ్ అధికారి ఎండి.అసీఫ్ అలీ తెలిపారు. టవేరా వాహనంలో మహదేవపూర్ నుండి భూపాలపల్లికి 8దుంగలను తరలిస్తుండగా మాటువేసి కాటారం గ్రామ శివారులో పట్టుకున్నట్లు రేంజ్ అధికారి అసీఫ్ అలీ తెలిపారు. పట్టుకున్న కలప విలువ సుమారు రూ.1లక్ష వరకు ఉంటుందని అన్నారు. పట్టుకున్న వారిలో రేంజ్ అధికారి అసీఫ్ అలీ, డిప్యూటీ రేంజ్ అధికారి హట్కర్ సురేందర్, సెక్షన్ అధికారి పొడేటి చంద్రశేఖర్, దామెరకుంట, చింతకాని బీట్ అధికారులు జి.రాజ్‌కుమార్, ఎ.అశోక్, డ్రైవర్ మహ్మద్, బేస్ క్యాంప్ రాజు, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## టీచర్లు సమయపాలన పాటించాలి

**-సూపర్వైజర్ జయపద్ర**

**-అంగన్‌వాడి కేంద్రాలకు 8 బెంచీల బహుకరణ**

చిట్యాల, ఆగష్టు 23, ప్రభాతవార్త



అంగన్ వాడి టీచర్లు సమయపాలన పాటించాలని సూపర్వైజర్ జయప్రద అన్నారు. మండలంలోని చల్లగరిగా గ్రామాలలోని అంగన్ వాడి కేంద్రాలలో తల్లులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్య సూత్రాలను పాటించాలని కోరారు. అనంతరం సూత్రాలను పాటించాలని కోరారు. అనంతరం గ్రామానికి చెందిన కర్రె అమర్నాథ్ రెడ్డి, అతడి సోదరుడు ప్రేమ్‌నాథ్ రెడ్డి, వారి తండ్రి కీర్తిశేషులు కర్రె నరసింహారెడ్డి, నానమ్మ లక్ష్మి జ్ఞాపకార్థం 8 బెంచీలను అంగన్ వాడి కేంద్రాలకు బహుకరించారు. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి భార్య సరోజన, మాజీ సర్పంచ్ కర్రె మంజుల అశోక్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, అంగన్ వాడి టీచర్లు తిరుపతమ్మ, కరుణ, శారద, కనకలక్ష్మి, కవిత, త్రివేణి, తల్లులు, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

# పర్యాటక ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

## సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి రాజకు వినతి

హన్మకొండజిల్లాబ్యూరో-ప్రభాతవార్త:
తెలంగాణ టూరిజం కార్పొరేషన్‌లో గత 23 సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించిలని, వారి వయోపరిమితిని 61 సంవత్సరాలకు పెంచాలని, సిపిఐ జాతీయ ప్రధాన కారన్యదర్శి మాజీ ఎంపీడి, రాజాను టూరిజం ఉద్యోగులు కోరారు. ఈ మేరకు సీపిఐ రాష్ట్ర నిర్మాణ కౌన్సిల్ సమావేశాలలో పాల్గొనేందుకు హనుమకొండకు విచ్చేసిన డి.రాజాకు టూరిజం కార్పొరేషన్ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బు రాజమౌళి ఆధ్వర్యంలో శుక్రవారం వినతిపత్రం అందజేవారు. ఈ సందర్భంగా సబ్బు రాజమౌళి మాట్లాడుతూ తమ సమస్యలకు ప్రభుత్వం దృష్టకి తీసుకెళ్లి పరిష్కరించాలని రాజాను కోరినట్లు చెప్పారు. టూరిజం కార్పొరేషన్‌లో గత 23 ఏళ్లుగా చాలిచాలని వేతనాలతో, రెగ్యూలర్ ఉద్యోగులతో సమానంగా తాము ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నామని, కానీ నేటి వరకు తమకు క్రమబద్ధీకరించలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర విభజన జరిగిన తరువాత



టూరిజం కార్పొరేషన్‌కు 941 పోస్టులు కేటాయించారని కాంట్రక్టు పద్దతిలో 170మంది మాత్రమే పని చేస్తున్నారని తెలిపారు. క్రమబద్ధీకరణ విషయములో ఆర్థిక పరమైన బాధ్యత టూరిజం కార్పొరేషన్ భరిస్తుందని, కార్పొరేషన్ ఎండి కూడా ప్రభుత్వానికి లేఖ రాశారని, ఇప్పటికైనా ప్రభుత్వం తమకు 61 సంవత్సరాల కాలపరిమితి పెంచుతూ రెగ్యూలర్ ఉద్యోగులతో సమానంగా వేతనాలు ఇవ్వాలని ఆయన కోరారు. అలాగే కేంద్ర ప్రబుత్వం నుండి తెలంగాణ రాష్ట్ర పర్యటక రంగం అభివృద్ధి కోసం రూ. 1000 కోట్ల ప్రత్యేక నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టూరిజం కార్పొరేషన్ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్.సాంబశివారెడ్డి, నాయకులు శ్రీధర్‌రెడ్డి, శ్యామ్, అజయ్, శ్రీనివాస్, తిరుపతి, సదానందం, రాఘవేంద్ర, కిరణ్, సతీష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.


**-మున్సిపల్ కార్మికుల సమస్యలపై కూనంనేనికి వినతి.....:**

మున్సిపల్ కార్మికుల సమస్యలపై హనుమకొండలోని హరిత హోటల్‌లో సిపిఐ తెలంగాణ రాష్ట్ర నిర్మాణ సమితి సమావేశాల్లో పాల్గొనేందుకు వచ్చిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు తెలంగాణ మున్సిపల్ కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏసు రత్నం, ఏఐటియుసి హనుమకొండ జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల కనీసం వేతనాలు 26వేల రూపాయలను ఇవ్వాలని పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో టిఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు బొట్ల బిక్షపతిమాదిగ, జేఏసీ వ్యవస్థాపకుడు ఏల్పుల ధర్మరాజుయాదవ్, ఏఐటియూసీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి, జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజారావు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సమయపాలన పాటించని పెద్ద అధికారి

## -అగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు

శాయంపేట, ఆగస్టు 23, ప్రభాతవార్త



మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆరోగ్య ఉప కేంద్రం, అంగన్వాడీ కేంద్రాల అధికారుల పనితీరును పరిశీలించి 24 గంటలు గడవక ముందే స్థానిక మండల ప్రజాపరిషత్ అభివృద్ధి కార్యాలయంలో సమయపాలన పాటించని పెద్ద అధికారి గురించి ప్రజల్లో గుసగుసలు జోరుగా వినిపిస్తున్నాయి. మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న మండల ప్రజాపరిషత్ కార్యాలయం పెద్దదికారి సమయపాలన పాటించకపోవడంతో వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం 11గంటలు దాటిన పెద్ద అధికారితో సహా ఏ ఒక్క అధికారి కార్యాలయానికి రాకపోవడంతో ఆయన బాటలోనే క్రింది స్థాయి అధికారులు పనిచేస్తున్నారని తెలుస్తుంది. పలు కారణాలతో సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వస్తే నిరాశతో పాటు నిరీక్షించాల్సిన దుర్భరమైన పరిస్థితి దాపురించిందని ప్రజలు వాపోతున్నారు. మండల ప్రజాపరిషత్ అభివృద్ధి కార్యాలయంలో సమయపాలన పాటించని అధికారులపై ఉన్నత అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. ఇకనైనా జిల్లా కలెక్టర్ దృష్టి సారించి ఉద్యోగులకు సమయపాలన పాటించే విధంగా చూడాలని ప్రజలు కోరడం గమనార్థం ఈ విషయమై స్థానిక మండల ప్రజాపరిషత్ అభివృద్ధి కార్యాలయం అధికారిని చరవాణి ద్వారా వివరణ కోరగా మా కింది స్థాయి అధికారులకు సమయపాలన ఉంటుంది కానీ, ఉన్నత అధికారులకు సమయపాలన ఉండదు. ఎగ్జిక్యూటీవ్ లైన్ పనుల మీద ఆఫీస్‌కు అప్రోచ్ అవ్వడానికి వెళ్లానని తెలిపారు. కింది స్థాయి అధికారులకు 10:30 నుండి 5గంటల వరకు ఉంటుందని తెలిపారు.

# రైతు రుణమాఫీపై బిఆర్ఎస్ పార్టీ నాయకులు తప్పుడు ప్రచారం సరికాదు

## -కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి

శాయంపేట, ఆగస్టు 23, ప్రభాతవార్త



రైతు రుణమాఫీపై బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారం సరికాదని, 8నెలల ప్రజాపాలనలో ప్రభుత్వానికి వస్తున్న మంచిపేరును చూసి ఓర్వలేకే బిఆర్ఎస్ ధర్నాలు, రాస్తారోకోలు చేస్తుందని ప్రజలెవరు మిమ్మల్ని నమ్మే పరిస్థితిలో లేరని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బుచ్చిరెడ్డి మాట్లాడుతూ రైతు రుణమాఫీపై బిఆర్ఎస్ పార్టీ నాయకులు తప్పుడు ప్రచారం తగదని,రైతులెవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.అర్హులైన రైతులకు తప్పకుండా రుణమాఫీ ప్రభుత్వం దశలవారీగా చేస్తుందని చెప్పారు.పదేళ్లలో ఏనాడు రైతుల గురించి మాట్లాడని బిఆర్ఎస్ పార్టీ నాయకులు రైతు రుణమాఫీ గురించి మాట్లాడే అర్హత లేదని,ధర్నాలు, రాస్తారోకోలు చేయాలనుకోవడం విడ్డూరంగా ఉందన్నారు.అనంతరం మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి మాట్లాడుతూ వరంగల్ సభలో రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ చేసిందని అన్నారు.చిన్న చిన్న పొరపాట్లతో కొంతమంది రైతులకు రుణమాఫీ కాలేదని,అటువంటి రైతుల నుండి ఫిర్యాదు తీసుకుని క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులు పరిశీలిస్తున్నారని తెలిపారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వైనాల కుమారస్వామి, పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, చిందం రవి రెడ్డి, సంఘం అధ్యక్షులు డి.తిరుపతి రెడ్డి, మారేపల్లి రవీందర్, రంగు బాబు, మహమ్మద్ రఫీ, ప్రపంచ రెడ్డి, కుక్కల భిక్షపతిలు పాల్గొన్నారు.

# మళ్లీ మొదలైన డీజేల మోత

## -డీజే నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూకి నగరవాసుల విజ్ఞప్తి

ప్రభాతవార్త-సుబేదారి:
శ్రావణమాసం మొదలవడంతో పెళ్లిళ్ల సందడి



మొదలైంది.ఈ క్రమంలో నగరంలోని చాలా ప్రాంతాల్లో డీజే సౌండ్స్ టపాకాయల మోతలతో రాత్రిళ్లు నగరవాసులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి.ఈ డీజేల శబ్దాల వల్ల గుండె సమస్యలు ఉన్నవారు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు ఇప్పటికే నగరంలో డీజే సౌండ్స్‌ను నిషేదించిన అధికారుల యొక్క ఆదేశాలను బేకాతరు చేస్తూ డీజే సౌండ్స్ నిర్వహిస్తున్నారు.చాలా సందర్భాల్లో ఈ డీజే సాంగ్స్ వల్ల మరణాలు సంభవిస్తున్నాయి. ఇప్పటికైనా ముందు జాగ్రత్తతో డీజే నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని నగరవాసులు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూకి విజ్ఞప్తి చేస్తున్నారు.




# స్వచ్ఛధనం-పచ్చధనం మహానగర వైభవం

ప్రభాతవార్త-బాలసముద్రం:



హనుమకొండ బాలసముద్రంలోని 30వ డివిజన్‌లో చిల్డ్రన్స్ పార్క్ ఆవరణలో 15వ ఆర్థిక సంఘం రూ.2కోట్ల నిధులతో నిర్మించబోతున్న అంగవైకల్య పిల్లలకు వసతి గృహం, ఆడిటోరియం నిర్మాణం,పార్క్ సుందరీకరణ కోసం శుక్రవారం వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి శంకుస్థాపన చేశారు.భవన నిర్మాణ పనులు వేగవంతం చేయాలని,నిర్ణిత సమయంలో అందుబాటులో ఉండాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.నిర్మాణ చేపట్టే ప్రదేశాన్ని పరిశీలించారు.పార్క్ ఆవరణలో నిర్మాణం చేపడుతున్న దృష్ట్యా చెట్లను పరిరక్షించేలా ప్రణాళికలను ఉంచాలని కోరారు.పార్క్ ఆవరణ మొత్తం కలియాతిరిగి పరిశీలించారు.పార్క్ ఆవరణలో ఎపుగా పెరిగిన పిచ్చిమొక్కలను వెంటనే తీసేయాలని అధికారులకు ఫోన్ ద్వారా తెలిపారు.నిత్యం ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించే విధంగా కనీస బాధ్యత మనపై ఉందని అన్నారు.రానున్న రోజుల్లో హైదరాబాద్ హైడ్రా తరహా అక్రమ కట్టడాలు నిర్మాణాలకు డీసీపి అధికారిని నియమించబోతున్నామని అన్నారు.తద్వారా పట్టణంలో స్థలాలకు విముక్తి కానుంది.మహానగరంలో ఉన్న భద్రకాళీ బండ్, పద్మక్షమ్మా గార్డెన్, ఏకాశిలా పార్క్, పబ్లిక్ గార్డెన్ ఇతర పార్క్ ఆవరణలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పోలీస్ శాఖ వారికీ ఖచ్చితమైనా ఆదేశాలు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, 7వ డివిజన్ కార్పొరేటర్ వేముల శ్రీనివాస్, స్థానిక మాజీ కార్పొరేటర్ కేశిరెడ్డి మాధవి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్ యాదవ్, నాయిని లక్ష్మారెడ్డి, బొంత సారంగం, వల్లపు రమేష్, పార్టీ నాయకులు, వాకార్స్ అసోసియేషన్ సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితాలో సవరణ చేసుకునే అవకాశాన్ని ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలి

హన్మకొండ జిల్లా బ్యూరో - ప్రభాతవార్త
ఓటర్ల జాబితాలో సవరణ కోసం ఎన్నికల సంఘం ఓటర్లకు అవకాశాన్ని కల్పించిందని ఈ అవకాశాన్ని ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి అన్నారు.శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఫోటో వివరాలతో కూడిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 20వ తేదీ నుంచి అక్టోబర్ 18వ తేదీ వరకు ఫోటో వివరాలతో కూడిన ఓటర్ల జాబితాలో సవరణలో చేసుకునే అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించిందన్నారు.అక్టోబర్ 29నాడు సవరణ చేసిన ఓటర్ల జాబితాను విడుదల జరుగుతుందన్నారు.ఆ రోజు నుండి నవంబర్ 28వరకు ఓటర్ల జాబితా పై అభ్యంతరాలు స్వీకరణ ఉంటుందన్నారు.ఓటు ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణకు జనవరి 1, 2025 అర్హత తేదీ అని పేర్కొన్నారు.తుది ఓటర్ల జాబితాను జనవరి 6,2025 నాడు విడుదల చేయడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ప్రసాదరావు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఇ.వి.శ్రీనివాస్ రావు, నిశాంత్, రజినీకాంత్, ఎండి నేహాల్ శ్యాంసుందర్, లక్ష్మణ్, ప్రభాకర్ రెడ్డి, ఎండి ఫైజుల్లా, జయంత్ లాల్ తదితరులు పాల్గొన్నారు.



# అధికారుల నిర్లక్ష్యంతోనే ఏజెన్సీ విద్యా వ్యవస్థ అస్తవ్యస్తం

**విద్యాశాఖ అధికారిని నియమించాలి... జిఎస్పీ**

*ములుగు క్రైమ్ (వెంకటాపురం), ఆగస్టు 23, ప్రభాతవార్త :*

వెంకటాపురం మండల కేంద్రంలోని ఆర్అండ్బి విశ్రాంతి భవనం ఆవరణంలో శుక్రవారం గొండ్వాన సంక్షేమ పరిషత్ సంఘ నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కార్యనిర్వహక అధ్యక్షులు పూనేం ప్రతాప్ అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా అధ్యక్షులు రేగ గణేష్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతమైన వెంకటాపురం మండలంలో విద్యా వ్యవస్థ కుంటుపడుతోందని ఆరోపించారు. వెంకటాపురం మండలంలో మండల విద్యాశాఖా అధికారి లేక ఏజెన్సీ ప్రాంతమైన వెంకటాపురం మండలంలో విద్యావ్యవస్థ కుంటుపడుతోందని ఆరోపించారు. వెంకటాపురం మండలంలో మండల విద్యాశాఖా అధికారి లేక ఏజెన్సీప్రాంతంలో విద్య వ్యవస్థ పరిరక్షణ లోపిస్తుందని అన్నారు. అధికారుల పర్యవేక్షణ లోపంతో ఉపాధ్యాయులు సమయపాలన పాటించడం లేదన్నారు. పర్యవేక్షించాల్సిన అధికారులు లేక ఉపాధ్యాయుల పనితీరు సరిగా అందడం లేదన్నారు. ప్రభుత్వ పాఠశాలల పనితీరు మెరుగు పర్చాలని ప్రభుత్వాన్ని కోరినారు. ప్రభుత్వ విద్యకు దూరం అయ్యే ప్రమాదం



ఉందన్నారు. ఆశ్రమ పాఠశాలలు బలోపేతానికి ఐటీడీఏ విద్యాశాఖా అధికారులు కృషి చేయాలని పేర్కొన్నారు. ఏజెన్సీ విద్యను బలోపేతం చేయాలని లేకుంటే గొండ్వాన సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ముఖ్య కార్యకర్తలు మేకల మహేష్, అట్టం మొహన్రావు తదితరులు పాల్గోన్నారు.

# వయనాడ్ బాధితులకు పీర్ల కృష్ణబాబు చేయూత

**అమ్మఫౌండేషన్ ద్వారా 50 వేల చెక్కు మంత్రి సీతక్కకు అందజేత**



**ములుగు క్రైమ్ (వెంకటాపురం), ఆగస్టు 23, ప్రభాతవార్త :** రాష్ట్రాలు దాటి మానవత్వాన్ని చాటుకుంటున్న అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ ఇటీవలే కాలంలో కేరళలో జరిగిన ప్రకృతి విపత్తు పాఠకులకు విధితమే. వయనాడ్ వరద భాదితులకు ఆర్థికంగా చేయూతను ఇవ్వడం కోసం అమ్మ ఫౌండేషన్ ముందుకొచ్చింది. శుక్రవారం పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, శిశు సంక్షేమ శాక మంత్రివర్యులు డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) ద్వారా కేరళ రాష్ట్రంలో వయనాడ్ వరద బాధితులకు అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పీర్ల కృష్ణబాబు 50 వేల రూపాయల చెక్ అందించడం జరిగింది. మంత్రి సీతక్క మాట్లాడుతూ కష్టాల్లో ఉన్నవారికి సహాయం చేయడంలో ఉన్న సంతృప్తి మరెందులో దొరకదన్నారు. వయానాడ్ వరద బాధితులకి సహాయం చేసిన కృష్ణ బాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అమ్మ ఫౌండేషన్ గత ఐదు సంవత్సరాలుగా పేద ప్రజలకు ఎన్నో సేవలు అందిస్తూవారి యొక్క మన్ననలను పొందుతూ ఉందని అన్నారు. అమ్మ ఫౌండేషన్ సంస్థ ప్రత్యేకంగా కరోనా పాండమిక్ సమయంలో పేద ప్రజలకు అనేక సేవలందించిన తీరు మరువలేనిదన్నారు. ఈకార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ ప్రతినిధులు పెద్దలు పాల్గొనడం జరిగింది.

# ప్రజా ప్రభుత్వంపై టిఆర్ఎస్ అక్కసు

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్**

**ములుగు జిల్లా క్రైమ్ (వెంకటాపురం), ఆగస్టు 23, ప్రభాతవార్త :**ప్రజా ప్రభుత్వంపై అక్కసుతో టిఆర్ఎస్ బురద జల్లే ప్రయత్నం చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ ఆరోపించారు. రైతులు అధైర్యపడొద్దని పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. రుణమాఫీ రైతులందరికి చేయడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. కొన్ని సాంకేతిక పరమైన కారణాలతో సంపూర్ణ రుణమాఫీ కాలేదన్నారు. రైతుల ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంక్ ఖాతా, రైతుల కుటుంబాలు గుర్తించకపోవడం అనే కారణాలతో రైతులకు రుణమాఫీ కాలేదు అన్నారు. రుణమాఫీ సమస్యలు గుర్తించి పరిష్కరించడానికి మండలానికో నోడల్ అధికారిని ప్రజా ప్రభుత్వం



నియమించిందని రైతులకు ప్రకటనలో తెలియచేసారు. గత ప్రభుత్వం రైతు బంద్ పేరుతో ప్రజా ధనాన్ని భూస్వాములకు దోచిపెట్టిందని విమర్శించారు. ప్రజా వ్యతరేకతతో గద్దె దిగినా టిఆర్ఎస్ వైఖరి మారలేదు అన్నారు. రోడ్లు ఎక్కి ధర్నా చేయడం అంటే.. నేరం చేసినోళ్లే న్యాయం కావాలని అరచినట్టు ఉందన్నారు. అర్హులందరికి రుణమాఫి అవుతుందని టిఆర్ఎస్ మాయమాటలు నమ్మొద్దన్నారు.

ములుగు వార్త

# ఏజెన్సీ భూ బదలాయింపు నిరోధక చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

**ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు ఉయిక శంకర్**



**ములుగు క్రైమ్ (వెంకటాపురం), ఆగస్టు 23, ప్రభాతవార్త :** మండల మేజిస్ట్రేట్ లక్ష్మీ రాజయ్యను ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు ఉయిక శంకర్ శుక్రవారం తన కార్యాలయంలో కలవడం జరిగింది. ఎల్టిఆర్ చట్టాలన్ని పటిష్టంగా అమలు చేయడంలో చొరవ చూపాలని తహసీల్దార్ను కోరినారు. వలస గిరిజనేతరులు భూముల క్రయవిక్రయాలు యదేచ్ఛగా చేస్తున్నట్లు తెలిపారు. ఎల్టిఆర్ చట్టం వచ్చిన తర్వాత షెడ్యూల్డ్ భూములను గిరిజనేతరులకు బదలాయించడం నిషేధం అన్నారు. ఏజెన్సీ భూ బదలాయింపు నిరోధక చట్టాన్ని అతిక్రమించి గిరిజనేతరులకు పట్టాలు చేస్తే అందుకు అధికారులు న్యాయస్థానాల్లో దోషులుగా నిలబడాల్సి వస్తుందని తెలిపారు. నూతనంగా తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించినందుకు శంకర్ కృతజ్ఞతలు తెలిపారు. చట్టాన్ని అమలు చేయడంలో తమ సంఘం సహకారం ఉంటుందని తెలిపారు. నాయకులు ఇర్ప రాజు, గోపి, వంశీ, వెంకటేష్, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వ్యవసాయ అధికారి భాధ్యతలు స్వీకరణ

*ప్రభాతవార్త కన్నాయిగూడెం*

మండలంలోని నూతన మండల వ్యవసాయ అధికారిగా ముంజా మహేశ్ భాధ్యతలు స్వీకారించారు.ఇతను మహదేవ్పూర్ మండల వ్యవసాయ అధికారిగా విధులు నిర్వహించి,కన్నాయిగూడెం మండలనికి బదిలి అయి నారు. అలాగే జిల్లా వ్యవసాయ అధికారి సురేశ్తో కలిసి ఐలాపూర్ గ్రామాన్ని సందర్శించి పంటల పరిక్షణ,పంటల వివరాల నమోదు కార్య క్రమాన్ని చేపట్టారు.అదేవిధంగా కన్నాయిగూడెం మండలంలోని పర్టిలైజర్షాపులను పరిశిలించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తారణ అధికారి కళ్యాణి పాల్గోన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

**తెలంగాణ ఉద్యమకారుల మండల అధ్యక్షుడు మిడుదల వెంకన్న**

**గోవిందరావుపేట, ఆగస్టు 23, ప్రభాతవార్త :** తెలంగాణ ఉద్యమ కారులను ప్రభుత్వం ఆదుకోవాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం గోవిందరావుపేట మండల అధ్యక్షుడు మిడుదల వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో పేండం హేమాద్రి ఉద్యమకారుల సమావేశం ఏర్పాటు చేయగా, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై వెంకన్న మాట్లాడుతూ ములుగు జిల్లా కేంద్రం నుండి మంగపేటవరకు నిర్వహించే చైతన్య యాత్ర విధి విధానాలపై చర్చించామని తెలిపారు. ములుగు జిల్లా నుంచి చైతన్య యాత్ర ప్రారంభం ప్రారంభమయ్యే రోజు నుంచి ప్రతి గ్రామం నుంచి ఉద్యమకారులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కారక్యక్రమంలో కడారి తిరుపతి, దర్శనాల సంజీవ, బత్తుల రాణి, కొండి రమేష్, అక్కినపల్లి రమేష్, ధర్మయ్య, రేండ్ల శ్రీనివాస్, ఉద్యమకారులు పాల్గోన్నారు.



# ప్రాణాంతకమైన గుంతను పూడ్చరా సారూ

**లక్ష్మీదేవిపేట తండ ప్రధాన రహదారిపై లోతైన గుంత పూడ్చకుండా వదిలివేసిన అధికారులు, అవస్తల్లో ప్రజలు**

**వెంకటాపూర్, ఆగస్టు 23, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలోని లంబాడీ తండా, నర్సింగాపూర్ వెళ్లే ప్రధాన రహదారిపైన లోతైన వెడల్పాటి గుంత ప్రాణాంతకంగా మారింది. సాక్షాత్తు ఒక ప్రజాప్రతినిధి ఇంటి ముందే ఇది ఉండటం అధికారులు కనీసం దానిని పూడ్చివేయకుండా చూడటం పలు విమర్శలకు దారితీస్తుంది. గత పదేళ్ల క్రితం లక్ష్మీదేవిపేట గిరిజన తంగా నుండి నర్సింగాపూర్ పోయే రహదారిపైన సీసీ రోడ్డు వేశారు. రోడ్డు నాణ్యతా ప్రమాణాలు లోపించడంతో కొద్ది రోజులకే సీసీ రోడ్డు ధ్వంసమైంది. గత రెండేళ్ల క్రితం గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ ఇంటి వద్ద సిసి రోడ్డు ధ్వంసమై వెడల్పాటి లోతైన గుంత ఏర్పడి ఏ కొద్ది పాటి వర్షం కురిసినా రోడ్డుపై మోకాలు లోతు నీరు నిలుస్తుండటంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. నిత్యం లంబాడీ తండాతో పాటు నర్సింగాపూర్ గ్రామానికి ప్రజలు పోతుంటారు. కాళ్లు, చేతులు విరిగిన వారు వివిధ ప్రాంతాల నుండి ఆటోలు, కార్లు, జీపుల్లో చికిత్స నిమిత్తం నర్సింగాపూర్ (పోలోని పల్లె) గ్రామానికి నిత్యం వెళుతుంటారు. వచ్చి పోయే వాహనాచోదకులకు, ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతుంది. గ్రామానికి చెందిన చిన్న పిల్లలు దాంట్లో పడి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉంది. దీనితో గ్రామస్తులు నిత్యం భయాందోళనలు చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రాణాంతకమైన గుంతను వెంటనే పూడ్చివేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.



# ఆలయ నిర్మాణం కోసం గోళి నరేందర్‌రెడ్డి విరాళం

*బీబీనగర్, ఆగస్టు 23*

*ప్రభాతవార్త*

బీబీనగర్ పట్టణంలోని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన శ్రీ మార్కండేయ స్వామి దేవస్థానం నిర్మాణం కోసం బీబీనగర్ తాజా మాజీ ఎంపిటిసి గోళి నరేందర్రెడ్డి తనవంతుద సహాయంగా సమకూర్చిన రూ.లక్ష ఆర్థిక సహాయాన్ని శుక్రవారం ఆలయ కమిటీ ప్రతినిధులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శివయ్య, ఆకుల సత్తయ్య, సామల ప్రభాకర్, వీరేశం, శంకర్, సత్యనారాయణ తదితరులున్నారు.

# రోడ్డు ప్రమాదాలు నివారణకై కలెక్టర్ ఫోకస్

***ములుగు జిల్లా, ఆగస్టు 23, ప్రభాతవార్త :*** ములుగు జిల్లా ప్రాంతాల్లో నిత్యం ఏదో ఒక ప్రాంతంలో ప్రమాదాలు జరుగుతున్న సంఘటనలపై జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్., జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీస్ ఐపిఎస్ రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. జిల్లాలో రోడ్లపై ప్రమాదాలు జరగకుండా నివారించాలని, ప్రమాదాలు కారణమయ్యే ప్రాంతాలను గుర్తించి రక్షణ జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలో ఉన్న జాతీయ రాష్ట్ర రహదారులపై ప్రమాదాలు తగ్గించడానికి అవలంబించాల్సిన విధానాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఎస్పి శభరీష్‌తో కలసి జిల్లా రోడ్డు సేఫ్టీ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రహదారులపై ఎక్కువగా ప్రమాదాలు జరగకుండా నివారించడం కోసం పోలీసు, రోడ్లు, భవనాలు, ఎక్సైజ్, ఆర్టీవో, ఆర్టీసీ తదితర శాఖలు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జాతీయ రహదారి 163పై ఎక్కువగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, ఆ ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్ వద్ద ఎటువంటి చర్యలు తీసుకోవాలనే విషయాలపై సమావేశంలో చర్చించారు. అధికంగా ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్ ప్రాంతాల వద్ద పోలీసులు, ఆర్ అండ్ బి అధికారులు వెళ్లి తనిఖీ చేసి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. నెల రోజుల్లో మళ్లీ ఒకసారి సమావేశం నిర్వహించి ప్రమాదాలు నివారించడానికి అన్ని శాఖల సమన్వయంతో రహదారుల వారిగా సమీక్ష చేస్తామన్నారు. సాంకేతిక సమస్య వల్ల ఒక ప్రమాదం కూడా జరగవద్దని, అని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రాణాలను నిలబెట్టాలని కోరారు. ఎస్పీ శభరీష్ మాట్లాడుతూ వేగాన్ని తగ్గించే నివారణ చర్యలు ఏమైనా ఉంటే వాటిని అభివృద్ధి చేయాలని, వేగాన్ని తగ్గించడానికి బారికేట్స్‌తో పాటు,





డంబుల్ స్ట్రిప్స్ పెట్టాలని, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రమాదాలు జరగకుండా పోలీస్ శాఖ ఇతర శాఖలతో సమన్వయంగా పనిచేయడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. అన్ని శాఖలు కలిసి ఒక్క ప్రాణం కూడా పోకుండా చూడాలని కోరారు.

### గవర్నర్ పర్యటనకు పక్కడ్బందీ ఏర్పాట్లు చేయాలి : జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఈ నెల 27, 28 తేదీల్లో జిల్లా పర్యాటన నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్పి. శభరీష్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ, డిఎఫ్ఓ రాహూల్ కిషన్ జాదవ్, ఏ ఎస్పి శివం ఉపాధ్యాయలతో కలిసి గవర్నర్ పర్యటన ఏర్పాటన్లపై జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 27న ములుగు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాకు చెందిన ప్రముఖ రచయితలు కళాకారులు వివిధ జాతీయ రాష్ట్రస్థాయి అవార్డు గ్రహీతలతో గవర్నర్ పరస్పరంగా చర్చిస్తారని, తదనంతరం జిల్లాలోని రామప్ప దేవాలయం, లక్నవరం సరస్సును సందర్శించి రాత్రి బస చేసి, మరుసటి రోజు హనుమకొండకు చేరుకుంటారని కలెక్టర్ తెలిపారు. జిల్లా అధికారులకు కేటాయించిన విధులను అత్యంత జాగ్రత్తగా నిబద్దతతో నిర్వర్తించాలన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఏర్పాట్లలో ఎలాంటి పొరపాటన్లకు తావివ్వకూడదని అన్నారు. ముఖ్యంగా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డిఎఫ్ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ, ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, ఆర్డిఓ సత్యపాల్‌రెడ్డి, డిఎస్పీ రవీందర్, ఆర్ అండ్ బి, జాతీయ రహదారుల పి ఆర్ ఇంజనీరింగ్ అధికారులు, ఆర్జీసీ అధికారులు, జిల్లా రవాణా శాఖ అధికారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏటూరునాగారం వార్త

మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

### గిరిజనుల ఆర్థిక పురోగతికి ప్రణాళికలు సిద్ధం చేయండి

ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్



**ఏటూర్‌నాగారం, ఆగస్టు 23, ప్రభాతవార్త:** గిరిజనుల ఆర్ధిక పురోగతికి ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలంగాణ షెడ్యూల్డ్ ట్రైబ్స్ కో ఆపరేటివ్ ఫైనాన్స్ డవలప్మెంట్ చైర్మన్ డా. బెల్లయ్య నాయక్ తేజావత్ అధికారులను ఆదేశించారు. స్థానిక ఐటిడిఏ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ట్రైకార్ పథకాలపై శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రైకార్ పథకాలైన ఎంఎస్ఎంఈ, ఎస్ఎస్, గిరి వికాసం, రూరల్ ట్రాన్స పోర్టేషన్ మరియు స్కిల్ డవలప్మెంట్ పథకాలు అమలు జరుగుతున్న తీరుపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ట్రైకార్ ద్వారా అమలవుతున్న పథకాలు కాకుండా గిరిజనుల అభివృద్ధికి వినూత్న రీతిలో పథకాలను అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గిరిజనులు ఫెండింగ్‌లో ఉన్న తమ సమస్యలను పరిష్కరించాలని ట్రైకార్ చైర్మన్‌ను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిణి చిత్రా మిశ్రా ఐఏఎస్, ట్రైకార్ జనరల్ మేనేజర్ శంకర్‌రావు, ట్రైకార్ స్టేట్ మిషన్ మేనేజర్ లక్ష్మీ ప్రసాద్, డీడీ పోచం, జీసీసీ డిఎం ప్రతాప్‌రెడ్డి, ఎస్‌వో రాజ్‌కుమార్, ఏటిడివో దేశీరామ్, జేడిఎం కొండలరావు గిరిజన సంఘాల నాయకులు మరియు గిరిజునలు పాల్గొన్నారు.

### సజావుగా రుణమాఫీ అర్హులందరికి అందుతుంది

–మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్



**వెంకటాపురం అర్బన్ ప్రభాతవార్త:** శుక్రవారం వెంకటాపురం మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్ మాట్లాడుతూ.. రేషన్ కార్డు లేకపోవడం, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంకు ఖాతాలో పేర్లు ఒకేరకంగా లేకపోవడం ఇంకా అనేక కారాణాలు వలన రైతులందరికీ రుణమాఫీ జరగలేదని, ఈ రైతు రుణమాఫీ ప్రక్రియ సజావుగా జరిగి, అర్హులందరికీ రుణమాఫీ జరుగుతుందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రూ.లక్ష రుణమాఫీ చేస్తే వడ్డీకి కూడా సరిపోక ఇబ్బందులు పడిన విషయాన్ని మర్చిపోయి, ఈ విషయంలో రోడ్లు ఎక్కి ధర్నాలు చేయడం అంటే, నేరం చేసినోల్లే న్యాయం కావాలని అరిచినట్లుందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న రుణమాఫీ ప్రక్రియలో ఎవ్వరి మాయమాటలు వలలో పడద్దు అని పేర్కొన్నారు.

## వార్త కథనాలకు స్పందన

### స్పందించిన ట్రాన్స్‌కో అధికారులు

విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం

ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు

భూపాలపల్లి ఎస్ఈ మల్సూర్ నాయక్

ములుగు డీఈ పులుసం నాగేశ్వర్ రావు

**ములుగు, ఆగస్టు 23, ప్రభాతవార్త :** మేడారం జాతర మేటీరియల్ వర్క్ అర్డర్ విషయంలో జరిగిన నిర్లక్ష్యం విషయంలో బాధ్యులైన ఏఈ వేణు కుమార్‌పై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని భూపాలపల్లి ఎస్ఈ మల్సూర్ నాయక్, ములుగు డిఈ పులుసం నాగేశ్వర్ రావు తెలిపారు. మేడారం జాతర 2018, 2020 మేడారం జాతరల్లో విధులు నిర్వహించిన తాడ్వాయి ఏఈ వేణు కుమార్ ఇనీషియల్ అకౌంట్స్, వర్క ఆర్డర్లు క్లోజ్ చేయకపోవడంపై గత మూడు రోజులుగా వార్త దినపత్రికలో పతాక శీర్షికన వరుస కథనాలు వస్తున్నాయి. దీనితో భూపాలపల్లి ఎస్.ఈ మల్సూర్ నాయక్, ములుగు డిఈ పులుసం నాగేశ్వర్ రావులు స్పందించారు. వార్త దినపత్రికలో వస్తున్న వార్త కథనాలపై తాము విచారణ చేపడతామని, వర్క్ ఆర్డర్, ఇనీషియల్ అకౌంట్‌లు క్లోజ్ చేయకపోవడం పై చర్యలు చేపడతామని అన్నారు. వర్క్ ఆర్డర్‌లు, ఇనీషియల్ అకౌంట్‌లు క్లోజ్ చేయాలని తాడ్వాయి ఏఈని ఎన్నోసార్లు మందలించామని, ఈ విషయంపై ఇప్పటి వరకు 19 మెమోలు ఇచ్చామని అన్నారు. వర్క్ ఆర్డర్‌లు క్లోజ్ చేయక నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఏఈ పై విచారణ చేపట్టి, శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని వారు ప్రభాతవార్తకు తెలిపారు. మేడారం జాతరలో వినియోగించిన వర్క్ ఆర్డర్‌లు క్లోజ్ చేయాలని ఇప్పటికే ఆదేశించామని, సదరు ఏఈకి ఇటీవల ఇచ్చిన మెమోల్లో అకౌంట్ అటాచ్ చేస్తామని కూడా హెచ్చరించామని వారు పేర్కొన్నారు. జాతర సమయంలో వినియోగించిన మెటీరియల్‌ను ఏ ఒక్కటి కూడా విడిచిపెట్టేది లేదని, ప్రజాధనం దుర్వినియోగం కాకుండా చూసే మాపై ఉందని, ఇందుకు బాధ్యులైన వారిపై విచారణ చేపట్టి వారిపై చర్యలు తీసుకుంటామని ఎస్.ఈ, డీఈ లు తెలిపారు.

### ఏజెన్సీ రోడ్లను పట్టించుకునేదెవరు....?

హైవేశాఖ అధికారులైతే కన్నెత్తి చూడటం లేదు

వరదతాకిడికి కొట్టుకుపోయిన రోడ్డు

అవస్థలు పడుతున్న రోడ్లవెంబడి షాపుల యజమానులు

నాలుగు రోజులుగా కురుస్తున్న కుండపోత వర్షం

**మేడారం, ఆగస్టు 23, ప్రభాతవార్త:** ఏజెన్సీ రోడ్లను పట్టించుకునేదెవరు అని రోడ్లకు ఇరువైపులా గల స్థానికులు ప్రశ్నిస్తున్నారు. నాలుగు రోజు లుగా మధ్యాహ్నం సమయంలోనే కుండపోత వర్షం కురుస్తుంది. బస్టాండ్ ప్రాంతం నుండి హరితహోటల్ వరకు, కొమరం భీం విగ్రహం నుండి ఆశ్రమస్కూల్ ఎదురుగా వరద తాకిడికి రోడ్లన్నీ కొట్టుకు పోయాయి. రోడ్డుకు ఇరువైపులా మీటరులోతున వరద పొంగి ప్రవహిస్తుంది. ఈ వరద ప్రభావంతో రోడ్డు వెంబడి రాళ్లు కొట్టుకుపోయి గోతులు పడ్డాయి. ఈవిషయాన్ని హవేశాఖ అధికారులకు తెలిపినా కన్నెత్తి చూడటం లేదు. రోడ్లకు ఇరువైపులా గల వ్యాపారస్తులు, స్థానికులు రోడ్డు కొట్టుకుపోవడంతో నడవలేని పరిస్థితి ఏర్పడింది. పెద్ద పెద్ద కందకాలు ఏర్పడి దారుణంగా తయారైంది. దీంతో షాపుల యజనుమాలు అవస్తలు పడుతున్నారు. వర్షం కురుస్తుండగా వరద ప్రవాహంలోనే ప్రయాణికులు షాపుల వద్దకు వెళ్లి సామాన్లు కొంటున్నారు. కొట్టుకుపోయిన కందకాల నుండి దాటాలంటే అదుపు తప్పి ప్రయాణికులు కింద పడి కాళ్లు విరిగే ప్రమాదాలు ఉన్నాయి. జిల్లా కలెక్టర్ దృష్టి పెట్టి సంబంధిత శాఖ అధికారులను పంపించి రోడ్డు మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు. బ్రతుకుదెరువు కోసం వచ్చిన వ్యాపారస్తులు రోడ్ల వెంబడి చిన్న బడ్డి కొట్లు పెట్టుకొని అమ్ముకుంటున్నారు. రోడ్డు కొట్టుకు పోవడంతో నాలుగు చక్రాల బండి సైతం పెట్టుకోలేని విధంగా ఉంది.





# నియోజకవర్గంలో 220కేవి సబ్‌స్టేషన్ ఏర్పాటుచేయాలి

### ఎస్సీ ఎస్టీ గ్రామాలలో విద్యుత్‌కు ప్రాధాన్యత ఇవ్వాలి

### నాణ్యత విద్యుత్‌ను అందించేందుకు అధికారులు పర్యటించాలి

### ఎమ్మెల్యే కడియం శ్రీహరి


**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో 220కేవీ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి విద్యుత్ అధికారులకు సూచించారు. నియోజకవర్గ పరిధిలో నెలకొన్న విద్యుత్ సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై శుక్రవారం జనగామ జిల్లాకలెక్టరేట్‌లో విద్యుత్ అధికారులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు నాణ్యతతో కూడిన విద్యుత్ అందించాలని, అలాగే నియోజకవర్గంలో నెలకన్నొ విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఐదు మండలాల్లో ఏడు సెక్షన్లు మాత్రమే ఉన్నాయని, మండలానికి రెండు సెక్షన్ల చొప్పున పది సెక్షన్లను ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన విద్యుత్ సౌకర్యం అందించాలన్నారు. నియోజకవర్గంలో 220కేవీ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలు రైతులకు నిరంతర విద్యుత్ సదుపాయం కొరకు మరో మూడుకొత్త సబ్‌స్టేషన్లను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. సామర్థ్యం గల సబ్‌స్టేషన్ల నిర్మాణం చేపట్టేందుకు ప్రతిపాదనలు అందించాలని, వాటి మంజూరు కొరకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లుతామన్నారు. నియోజకవర్గంలో 1,23,175సర్వీసులు ఐదు మండలాల్లో ఉన్నాయన్నారు. అందులో 40వేల కనెక్షన్లు వ్యవసాయానికి సంబంధించినవని తెలిపారు. ప్రతీ సంవత్సరం సుమారు వేయిమంది రైతులు విద్యుత్ కనెక్షన్ల కోసం దరఖాస్తు చేసుకుంటున్నారని అందుకు తగిన ప్రణాళికలను రూపొందించుకోవాలన్నారు. డీఈ, ఏఈలు వారి సబ్‌స్టేషన్ పరిధిలో క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను పరిష్కరించాలని తెలియచేశారు. ఎస్సీ,ఎస్టీ కాలనీలలో మెరుగైన విద్యుత్ సరఫరా కొరకు అధికారులు కృషిచేయాలని ఎమ్మెల్యే కోరారు. ఇండ్లపై వెళ్లుతున్న హైటెన్షన్ వైర్లను తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని అందుకు అవసరమైన నిధుల కొరకు ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. వనపర్తిలో జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు దృష్టిపెట్టాలన్నారు. విద్యుత్ కనెక్షన్లకోసం దరఖాస్తు చేసుకున్న వారికి త్వరితగతిన మీటర్లు మంజూరు చేయాలన్నారు. రఘునాథపల్లి పరిధిలో వ్యవసాయ కనెక్షన్లు అత్యధికంగా ఉన్నాయని, 220కేవి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులకు సూచించారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా విద్యుత్ అధికారులు, సిబ్బంది విధులు నిర్వర్తించాలని లేనిపక్షంలో చర్యలు తప్పవన్నారు. అలాగే నియోజకవర్గంలో వేలాడుతున్న విదునయత్ వైర్లపై ప్రత్యేక శ్రద్ధవహించాలని తెలిపారు. ప్రజలు ఇబ్బందిపడుతున్న సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి తగినచర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే అధికారులకు ఆదేశాలిచ్చారు. అదేవిధంగా విద్యుత్ ఓల్టేజి, లైన్ల మరమ్మతులపై ప్రత్యేక దృష్టిసారించి త్వరితగతిన పూరినత చేయాలన్నారు. విద్యాత్ ప్రజావాణితోపాటు గ్రామస్థాయి ప్రజావాణి నిర్వహించి ప్రజలనుంచి వచ్చే ఫిర్యాదులను తక్షణమే సమస్య పరిష్కరించే విధంగా అధికారులు చొరవ చూపాలని, నిర్లక్ష్యం వ్యవహరిస్తే వారిపై చర్యలు తప్పవన్నార. సమావేశంలో ఆర్డీవో వెంకన్న, విద్యుత్ అధికారులు ఎస్ఈ వేణుమాధవ్, డీఈలు జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ లక్ష్మీనారాయణ, హుస్సేన్‌నాయక్, డీఈ ఎంఆర్‌టీ విజయ్‌కుమార్, డీఈ టెక్నికల్ గణేష్, ఎస్ఎఓ జయరాజు, విద్యుత్‌శాఖ అధికారులు పాల్గొన్నారు.



# 27న కోటగుళ్ళను సందర్శించనున్న గవర్నర్





**గణపురం, ఆగష్టు 23, ప్రభాతవార్త**

ఈ నెల 27న తెలంగాణ గవర్నర్ శ్రీ జిష్టుదేవ్ వర్మ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గణపురం మండల కేంద్రంలో ఉన్న శ్రీ భవానీ సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళను సందర్శించనున్నారు. వరంగల్ ఉమ్మడి జిల్లా పర్యటనలో బాగంగా మూడు రోజులపాటు చారిత్రక కట్టడాలను సందర్శించనున్నారు. 27న మధ్యాహ్నాం మూడు గంటల నుండి నాలుగు గంటల వరక ములుగు జిల్లా రామప్ప, జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం కోటగుళ్లలో గవర్నర్ పర్యటన కొనసాగ నుంది.గవర్నర్ పర్యటనను పురస్కరించుకొని అధికారులు భారీఏర్పాట్లు చేస్తున్నారు.

# సోషల్ వెల్ఫేర్ పాఠశాల ఆకస్మిక తనిఖీ..

### విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్



**జనగామ టౌన్, ఆగస్టు 23 ప్రభాతవార్త :**

విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు నాణ్యతతోకూడిన భోజనం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ అధికారులకు సూచించారు. శుక్రవారం రాష్ట్ర సివిల్ సప్లైస్ కమిషనర్ డీఎస్.చౌహాన్ వసతిగృహాలను తనిఖీ చేయడంతోపాటు విద్యార్థులకు అందించే భోజనం నాణ్యతగా అందుతుందా లేదా ప్రత్యక్షంగా పరిశీలించాలని ఆదేశించిన మేరకు జనగామ జిల్లాకేంద్రంలోని సోషల్‌వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలను అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ ఆకస్మికంగా సందర్శించి తనీఖీలు చేపట్టారు. ఈసందర్భంగా విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో వారికి అందించే భోజనం ఎలా ఉంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్టాక్‌ను పరిశీలిస్తూ రిజిస్టర్‌లను తనిఖీ చేశారు. ప్రభుత్వం పేద విద్యార్థుల సంక్షేమంకోసం నాణ్యమైన విద్యతోపాటు మంచి భోజనం అందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులతో అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ మాట్లాడుతూ క్రమశిక్షణతో మెలగాలని, అదేవిధంగా విద్యలో రాణించి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో సివిల్‌సప్లై డీఎం హథిరాం, పౌరసరఫరాల అధికారిణి సరస్వతి, సోషల్‌వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సివిల్‌సప్లయ్ డీటీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# 29న జిల్లాలో గవర్నర్ పర్యటన

### ఏర్పాట్లు పరిశీలించిన గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీ వెంకటేశం

**జనగామ టౌన్, ఆగస్టు 23 ప్రభాతవార్త :**

జనగామ జిల్లాలో ఈనెల 29న తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పర్యటన నిమిత్తం ఏర్పాట్లను శుక్రవారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా, అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్‌లతో కలిసి గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వివిధ శాఖలను సందర్శించి పర్యవేక్షించారు. గవర్నర్ పర్యటనకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. అందుకు తగిన అన్ని ఏర్పాట్లపై జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం జనగామ మండలం ఓబుల్‌కేశ్వాపూర్ గ్రామపంచాయతీలో గల వేంకటేశ్వరస్వామి దేవాలయంవద్ద గల మినీ ఆడిటోరియాన్ని సదర్శించి తనిఖీచేశారు. ఈసందర్భంగా జిల్లాకు చెందిన 20మంది రచయితలు, కళాకారులు, జాతీయ, రాష్ట్ర పురస్కార గ్రహీతలతో సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. రోడ్ల మరమ్మతులు, పరిశుభ్రత చర్యలు చేపట్టాలని, భోజన వసతులు, తాగునీరుకు సంబంధించిన సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేవారు. ఈకార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నేరాల నియంత్రణ కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి...

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



**ప్రభాతవార్త ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి**

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, వీటితో నేరాలను కట్టడి చేయవచ్చని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. శుక్రవారం మొగుళ్ళపల్లి మండలం రంగాపూర్‌లో గ్రామస్తులు, దాతల సహకారంతో సుమారు రూ. 5లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన 50 సీసీ కెమెరాలను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుతో కలిసి ఎస్పీ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.... శాంతి భద్రతలు ఎక్కడైతే పటిష్టంగా ఉంటాయో అక్కడే అభివృద్ధి సాధ్యమని, ప్రజల రక్షణ, భద్రత గురించి పోలీసులు ఎల్లవేళలా పనిచేస్తున్నారని ఎస్పీ పేర్కొన్నారు. సీసీ కెమెరాల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, ఏ చిన్న సంఘటన జరిగినా వెంటనే తెలుసుకోవచ్చన్నారు. గ్రామాల్లో సీసీ కెమెరాలవల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, ఏచ్ని సంఘటన జరిగిన వెంటనే తెలుసుకోవచ్చున్నారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు మరింత భద్రత కల్పిస్తాయని తెలిపారు. సీసీ కెమెరాలతో నేరాలను అదుపు చేయవచ్చుని, నేరస్థులు సీసీ కెమెరాలు ఉన్న ప్రదేశంలో నేరం చేసేందుకు వెనకడుగు వేస్తారని తెలిపారు. పటిష్టమైన సీసీ కెమెరాల రక్షణ వ్యవస్థ ఉండడంతో ప్రజల్లో భరోసా ఉంటుందన్నారు. దొంగతనాలు మరియు ఇతర నేరాలను అలాగే రోడ్డు ప్రమాదాలు మరియు నిందుతులను అరెస్టు చేయడంలో కెమెరాలు సహాయపడతాయని, ముఖ్యంగా గంజాయి, డ్రగ్స్ తమ గ్రామాల్లో ఉంటే పోలీసు అధికారులకు తెలియజేయాలని ఎస్పీ కిరణ్ ఖరే గారు సూచించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ...రంగాపూర్ గ్రామస్తులు, దాతలు రూ. 5 లక్షలతఓ సీసీ కెమెరాలను భద్రత కోసం ఏర్పాటు చేయడం అందరికి ఆదర్శ నీయమన్నారు. అన్ని గ్రామాల ప్రజలు ఇలాగే సీసీ టీవీ కెమెరాలను అమర్చుకోవాలని కోరారు. నేరాల నివారణతో పాటు కేసుల గుర్తింపులో సీసీ కెమెరాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని, నేరాలను అదుపు చేసేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రజలు, వ్యాపారస్తులు, స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డిఎస్పి సంపత్‌రావు, చిట్యాల సీఐ మల్లేష్, మొగుళ్ళపల్లి ఎస్సై అశోక్ కుమార్, రంగాపూర్ గ్రామ ప్రజాప్రతినిధులు, సీసీ కెమెరాల దాతలు బల్గురి సంతోష్ రావు, లింగారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల కబ్జా కథనాల పైన రెవిన్యూ యంత్రాంగం నిద్రమత్తు వదలరా..?

### ఏఎన్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మహేష్

### గిరిజనేతరుడి కబ్జాలో ఉన్న ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలి

**ములుగు క్రైమ్ (వెంకటాపురం), ప్రభాతవార్త :**

గత కొన్ని రోజులుగా చిన్న బాబు పెద్ద దందా అని వస్తున్న వరుస కథనాల పైన రెవిన్యూ అధికారులు పూర్తి స్థాయిలో స్పందించాలని ఏఎన్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కుంజ మహేష్ కోరినారు. శుక్రవారం వెంకటాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ విశ్రాంతి భవనం యందు కట్టం భీమయ్య అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మహేష్ పాల్గొన్నారు. వెంకటాపురం జెడ్ సర్వే నెంబర్ 16, 17 లో ఉన్న ప్రభుత్వ భూమి గిరిజనేతరుడి కబ్జాలో ఉన్న విషయం రెవిన్యూఅధికారులకు తెలిసి కూడా నిద్ర నటిస్తున్నారని మహేష్ అధికారుల పైన మండిపడ్డారు. మండలంలో వివిధ సర్వే నెంబర్ లలోని ప్రభుత్వ భూములు కబ్జా అవుతున్నయని పలు పత్రికల్లో వస్తున్న వార్తలతో అధికారుల నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ భూములను కాపాడాలని జీఎస్పీ, ఏఎన్ఎస్ సంఘాలు పోరాటం చేసాయి అన్నారు. ఫలితంగా వీపీ గౌతమ్ సబ్ కలెక్టర్‌గా ఉన్న సమయంలో ప్రభుత్వ భూములను రక్షించాలని లక్షల రూపాయలు ప్రజా ధనాన్ని వెచ్చించి సిమెంట్ దిమ్మలు కట్టించారని గుర్తు చేశారు. ఇప్పుడు ఆ దిమ్మలు కూల గొట్టి కొంతమంది గిరిజనేతరులు అక్రమ నిర్మాణాలు చేస్తున్నా అధికారులు పట్టించు కోవడం లేదన్నారు. ప్రభుత్వ భూములను కబ్జా చేస్తూ చిన్న బాబు పెద్ద దందా చేస్తున్నారని పత్రికా కథనాలు వస్తే తూతూ మంత్రంగా ప్రభుత్వ భూమి అని బోర్డు పెట్టి చేతులు దులిపేసుకోరాదు అన్నారు. చిన్నబాబు కబ్జాలో ఉన్న వందలాది ఎకరాల ప్రభుత్వ భూములను వెనక్కి తీసుకొని నిరుపేద గిరిజనులకు అసైన్‌మెంట్ చేయాలన్నారు. చిన్నబాబు దురాగతాల పైన మాట్లాడితే గతంలో ఆదివాసీ నాయకులపైన తప్పుడు కేసులు పెట్టించిన ఘనుడు చిన్న బాబు అన్నారు. పదేళ్ల తర్వాత ఏర్పడ్డ ప్రజా ప్రభుత్వం ఇలాంటి దుర్మార్గు లను కఠినంగా శిక్షించి ప్రజలను కాపాడాలని కోరినారు. ఈ కార్యక్రమలో బొగ్గుల కృష్ణ,నాగేష్,పూనెం లక్ష్మయ్య,కట్టం నాగేష్ పాల్గొన్నారు.






# ఎల్వీఆర్ నగర్‌లో ముదిరిన విద్యుత్ మీటర్ల వివాదం

## పేదలను పీడించి వసూళ్లు చేశారని ఆరోపణలు

## ప్రశ్నిస్తే భౌతిక దాడులు గుడిసెలు కూల్చేస్తారా

## మీసాల ప్రకాష్‌పై మండిపడ్డ కాలనీ వాసులు

## ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేసిన కొండా

**పోచమ్మ మైదాన్ కార్పోరేషన్, ప్రభాతవార్త :** గ్రేటర్ వరంగల్ నగరం 27వ డివిజన్ పరిధిలోని గత 18 సంవత్సరాలుగా వ్యక్తిగత కరెంట్ మీటర్ కనెక్షన్ లేకుండా ఒకేసబ్ మీటర్‌పై కరెంటు వినియోగం చేసుకుంటూ లక్షల్లో బిల్లు చెల్లిస్తూ ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో మంత్రి కొండా సురేఖ హామీ ఇచ్చిన విధంగానే ఎల్వీఆర్ నగర్ కాలనీలోని నిరుపేద ప్రజలకు వ్యక్తిగత కరెంటు మీటర్లు కాంగ్రెస్ ప్రభుత్వంలో స్థానిక శాసన సభ్యురాలు కొండా సురేఖ ఆధ్వర్యంలో దాదాపు 190 గుడిసెలకు విద్యుత్ మీటర్ల కేటాయింపు ప్రక్రియ పూర్తి అయిన సందర్భంగా మంత్రి కొండా దంపతులకు ధన్యవాదాలు తెలుపుతూ వారి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన అనంతరం ఎల్వీఆర్ నగర్‌లో జరగుతున్న పరిణామాలపై కొంతమంది కాలనీ వాసులు మీడియా సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో గుడిసె వాసులు వినియోగించుకున్న విద్యుత్ సంస్థకు సుమారు 16 లక్షల రుపాయలు బకాయి ఉన్నట్టుగా బకాయి చెల్లించిన తర్వాతే విద్యుత్ మీటర్ కనెక్షనున్న ఇవ్వడం జరుగుతుందని ఇట్టి ప్రక్రియలో భాగంగా సీనియర్ నాయకుడు మీసాల ప్రకాష్ నేతృత్వంలో కాలనీ అధ్యక్షుడు నాగరాజుతో కలిసి 190 గుడిసెలకు గాను పదివేల రూపాయల చొప్పున వసూళ్లు చేసారని చేసిన రూపాయలు 19 లక్షలుగా కాలనీ వాసులు చెబుతున్నారు. కాగా 16 లక్షల బకాయిలో కేవలం 14 లక్షలు మాత్రమే చెల్లించారని మిగతా డబ్బుల విషయంలో కాలనీ వాసులు మీసాల ప్రకాష్‌ను ప్రశ్నిస్తే అతని అనుచరులతో ప్రశ్నించిన వారిపై భౌతిక దాడులు చేయించి వారి గుడిసెను తొలగించడం కూడా జరిగిందని ఎల్వీఆర్ నగర్ వాసులు అంటున్నారు. అంతేకుకుండా విద్యుత్ మీటర్ల కనెక్షన్ అమర్చడంలో సంబంధించిన పరికరాలు అతని దగ్గరే కొనాలని ఓ దుకాణం తెరచి బయట షాపులో కన్న అధిక రేట్లతో అమ్ముకొని పేదలను ఆర్థికపరమైన ఇబ్బందులు పెడుతున్నారని కొండా దంపతులను ఆశ్రయించకుండా చేస్తూ ప్రశ్నించినవారిపై దుర్భాషలాడుతున్నాడని వారు వాపోతున్నారు. ఇట్టి విషయాన్ని కొంతమంది కాలనీ వాసులు గురువారం పార్టీ క్యాంపు ఆఫీసుకు వెళ్లి నేరుగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు దృష్టికి తీసుకుపోగా ఇలాంటి ఆర్థికపరమైన అంశాలతో పేదలను ఇబ్బందులు పెడితే ఎంతటి వారినైనా క్షమించేది లేదని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో వెనుకాడబోమని బహిరంగంగా స్పష్టం చేశారు. స్థానిక నాయకుడని చెప్పుకుంటూ ఎల్వీఆర్ నగర్ పేద ప్రజలపై పెత్తనం చెలాయిస్తున్న మీసాల ప్రకాష్ అరాచకత్వాన్ని ఎండగట్టాలని స్థానికుల పై భౌతిక దాడులు గుడిసెలు కూలగొట్టి వారిని భయభ్రాంతులకు గురిచేసి వారిని హింసిస్తూ కొండా దంపతులకే కాకుండా పార్టీకి చెడ్డపేరు తీసుకు వస్తున్న మీసాల ప్రకాష్ పైన కఠిన చర్యలు తీసుకోవాలని కొండా దంపతులను కాలనీ వాసులు వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో గుడిసే వాసులు చేలకల రాజు, ఏనుగు శైలజ, తుర్క పద్మ, రాజేశ్వరమ్మ, మిట్టగడుపుల ఈశ్వర, అంజమ్మ, మామిడి వెంకట్రాజ్యం, మామిడి లక్ష్మి, ఎడ్ల అనసూయ, ఎడన్ల శ్రీకాంత్, కనకరాజు, శ్రీను, భాస్కర్, రమ, భద్రమ్మ, సుగుణమ్మ, సమక్క, రాధమ్మ, చుంచు సుగుణమ్మ, జయమ్మ, హాజీ పాల్గొన్నారు.





# 22వ డివిజన్‌లో బల్దియా అధికారుల పర్యటన

## స్థానిక సమస్యలపై అధికారులకు వివరించిన కార్పోరేటర్





**పోచమ్మ మైదాన్ కార్పోరేషన్, ప్రభాతవార్త :** గ్రేటర్ వరంగల్ నగర పాలక సంస్థ పరిధి 22వ డివవిజన్‌లో శాంతినగర్, మర్రి వెంకటయ్యకాలనీ రామ్నాథ పూరి, గాయత్రి కాలనీ 1 బ్యాంక్ కాలనీ సెకండ్ బ్యాంక్ కాలనీలో ఇతర కాలనీలో వర్షాకాలం వస్తే వరద నీరు రోడ్ల మీద నిలిచి నీటి ప్రవాహంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లిన కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి. స్పందించిన కమిషనర్ వెంటనే అధికారులను డివిజన్లో పర్యటించాలని స్థానిక సమస్యలను అతి త్వరలో పరిష్కరించాలని కమిషనర్ సూచించారు. ఈ నేపథ్యంలోనే శుక్రవారం స్థానిక కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామితో కలిసి అధికారులు డివిజన్లోని అన్ని కాలనీలలో పర్యటించి ప్రతి ఒక్క సమస్యను తెలుసుకొని డ్రైనేజ్ కానీ మరియు కలవట్లు ఇతర రోడ్లు మరమ్మత్తులు చేయడంతో పాటు కొత్త రోడ్లు వేయాలని కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎ.సి.సి. శ్రీనివాస్ రెడ్డి, ఇఇ. శ్రీనివాస్, డిప్యూటి ఇఇ రంగారావు, సియంహెచ్ఓ రాజేష్, ఇఇ కృష్ణమూర్తి, సానిటరి ఇన్స్‌పెక్టర్ ధరం సింగ్, వర్క్ ఇన్స్‌పెక్టర్ విక్రమ్, సుమన్, జవాన్లు, స్థానిక నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# నిర్మాణ పనులలో వేగం పెంచాలి

## జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్

**ములుగు జిల్లా, ఆగస్టు 23, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలో నూతన మెడికల్ కళాశాల, సమీకృత కలెక్టరేట్ భవనాల నిర్మాణ పనులలో వేగం పెంచి, త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో నూతన మెడికల్ కళాశాల, సమీకృత కలెక్టరేట్ భవనాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజతో కలసి సందర్శించారు. ముందుగా మెడికల్ కళాశాలలో క్లాస్ రూమ్స్, లెక్చర్ హాల్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీస్ రూమ్, లైబ్రరీ, ల్యాబ్, హాస్టల్, మెస్, టాయిలెట్స్‌లో జరుగుతున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్మాణ పనులలో వేగం పెంచాలని, అవసరమైతే అదనపు వర్కర్స్‌తో షిఫ్ట్‌ల వారిగా పనులు చేయించి 10 రోజుల్లో మెడికల్ కళాశాల పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీకృత కలెక్టరేట్ కార్యాలయం నిర్మాణ పనులు వేగం పెంచి నిర్ణీత కాలంలో నాణ్యత ప్రమాణాలు లోపించకుండా డిసెంబర్ మాసంలోపు పూర్తి చేసి అధికారులకు అందించాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వర్షాకాలం ముగుస్తున్నందున వర్కర్లను పెంచి బ్రిక్ వర్క్, ప్లాస్టింగ్, స్టెప్స్ తదితర పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, మూడు సార్లు వాటర్ ప్యూరింగ్ చేయాలని సూచించారు. నూతన కలెక్టరేట్ వచ్చే రహదారి కూడా వేగం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టి.జి.ఎం.ఐ.డి.సి. ఈఈ ప్రసాద్, డిఈ రాజశేఖర్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ మోహన్‌లాల్, ములుగు మండల తహసీల్దార్ విజయ భాస్కర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





# హిడ్మా బెటాలియన్‌కు చెందిన ఇద్దరు మావోయిస్టులు లొంగుబాటు

## -ఒక్కొక్కరి తలపై రూ.8లక్షలు రివార్డు



**చర్ల, ప్రభాతవార్త :** మావోయిస్టు అగ్రనేత హిడ్మా బెటాలియన్ నెంబర్ వన్‌కు చెందిన ఇద్దరు నక్సలైట్లు ఛత్తీస్‌ఘడ్‌కు చెందిన సుక్మా పోలీసులు, సీఆర్‌పీఎఫ్ పోలీసులు ముందు లొంగిపోయారు. ఒక్కొక్కరి తలపై రూ.8లక్షల రివార్డు ఉందని పోలీసులు వెల్లడించారు. వీరు మడకం ముయా, మడకం సన్నలుగా గుర్తించారు. మడకం ముయా పీఎల్‌జీఏ బెటాలియన్1లో కంపెనీ నెంబర్2లోని ప్లాటూన్ నెంబర్ 2 సెక్షన్ బీలో పార్టీ సభ్యుడు, కాగా మడ్కం సన్న అదే బెటాలియన్‌లోని ప్లాటూన్ నెంబర్ 3లో సెక్షన్ బీ పార్టీ సభ్యుడని పోలీసులు వివరించారు. వీరు వీరి ఆయుధాలను పోలీసుల ముందు వదిలి జనజీవన స్రవంలో కలుస్తామని కోరగా, పోలీసుల నుంచి వీరికి నగదు బహుమతి, పలు సౌకర్యాలను కల్పించడం జరిగిందని తెలియజేశారు.

# సౌకర్యవంతమైన సేవలే లక్ష్యం కావాలి

## మణుగూరు ఏరియా పెన్షన్ అదాలత్‌లో జీఎం దుర్గం రామచందర్

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 23 :** సింగరేణి సంస్థలో పనిచేసి పదవీ విరమణ పొందిన మాజీ సింగరేణి ఉద్యోగులకు సౌకర్యవం తమైన సేవలు అందించడమే సింగరేణి భవిష్యనిధి కార్యాలయ సిబ్బంది లక్ష్యం కావాలని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఏరియా పీవీకాలనీ కమ్యూనిటీహాలు నందు సీఎంపీఎఫ్ కొత్తగూడెం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన పెన్షన్ అదాలత్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మాజీ సింగరేణీయుల సీఎంపీఎఫ్ సమస్య పరిష్కారానికి యాజమాన్యం తమవంతు సహకా రాన్ని అందిస్తుం దన్నారు. ప్రతినెలా పెన్షన్ కోసం ఎదురుచూసే లబ్ధిదా రులకు మెరుగై నసేవలు అందించడం కోసం పెన్షన్ అదాలత్ నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. అనంతరం సీఎంపీఎఫ్ రీజనల్ కమీషనర్ ఎం.కనకమ్మ మాట్లాడుతూ సీఎం పీఎఫ్ లబ్ధిదారుల సమస్యల సత్వర పరిష్కారానికి ఆన్‌లైన్ ద్వారా సేవలు అందించడం జరుగుతుందని అందుకు అవసరమైన చర్యలు చేపడతామ న్నారు. పెన్షనర్లకు సౌలభ్యమైన సేవలు అందించడమే తమ లక్ష్యమని, సెల్‌ఫోన్ ద్వారా కూడా సమస్యను వివరించినప్పుడు పెన్షన్ లబ్ధిదారులకు అవగాహన కల్పించడం జరుగుతుం దన్నారు. తొలుత 2020-21, 2021-22 రెండు సంవత్సరాల సీఎంపీఎఫ్ ఆడిటిస్లిప్పులు, 2022-23 ఆడిట్ సీట్లు, రివైజ్డ్ పెన్షన్ ఆర్డర్లు అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా డీజీఎం (పర్సనల్) ఎస్.రమేష్, సీఎంపీఎఫ్ అధికారి చిరంజీవి, డీవైపీఎం అవి నాష్, పర్సనల్ ఆఫీ సర్ సింగు శ్రీని వాస్, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ నాయకులు వి.కృష్ణంరాజు, వై.రాంగోపాల్, ఐటీప్రోగ్రామర్ సురేష్, సీఎంపీఎఫ్ సిబ్బంది సీతారాం, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఆర్వోఆర్ చట్టం ముసాయిదాపై చర్చావేదిక

ప్రభాతవార్త ప్రతినిధి,జనగామ :




జిల్లాలోని సమీకృత కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ అధ్యక్షతన ఆర్డీవోలు కొమురయ్య, వెంకన్నలతోకలిసి నూతన ఆర్వోఆర్ చట్టం-2024ముసాయిదాపై శుక్రవారం చర్చా వేదికగా సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకరానున్న నూతన ఆర్వోఆర్ -2024చట్టం రూపకల్పనలో ప్రజలు, రైతులు రైతుసంఘాల నాయకులు, సీనియర్ అధికారులు, న్యాయవాదులు, సామాజిక కార్యకర్తలనుంచి అభిప్రాయ సేకరణకోసం సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈసందర్భంగా జనగామ ఆర్డీవో కొమురయ్య మాట్లాడుతూ భూముల రికార్డింగ్ అథారిటీ తహసీల్దార్లకు ఇవ్వానలి, అప్పీల్ అధికారాలు ఆర్డీవోలకు, రీ అప్పీల్ అధికారాలు కలెక్టర్‌కు ఇవ్వాలని, ఆపైన సివిల్ కోర్టునూ శ్రయించే విధంగా ఉండాలని సూచించారు. అనంతరం స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవో వెంకన్న మాట్లాడుతూ కొత్త ఆర్వోఆర్ చట్టాన్ని అందరూ స్వాగతించాలన్నారు. ఎంతో వేగంగా, సులభరీతిలో అయ్యేవిధంగా ఈ చట్టాన్ని తీసుకొస్తున్నట్లు తెలిపారు. తరిగొప్పుల తహసీల్దార్ చారి మాట్లాడుతూ పహాణీలు కచ్చితంగా ప్రింట్‌ఔట్ తీసుకొని పెట్టుకోవాలని, మ్యుటేసన్, సక్సెషన్ కేసులకు ఎలాంటి వసూళ్లు చేయకుండా నమోదు చేయాలని తెలిపారు. అనంతరం వివిధ రంగాల ప్రజలు, రైతులు సామాజిక కార్యక్తలు తమ అభిప్రాయాలను వేదికలో మాట్లాడుతూ ఆర్వోఆర్ చట్టం ద్వారా ప్రభుత్వ భూముల పరిరక్షణ చేయాలని, వివిధ మ్యుటేషన్లలో వేరుగా పడిన భూమిని విభజించాలని, మండలాల వారీగా రెవెన్యూ అధికారులు, సర్వేయర్లను నియమించాలని సూచించారు. చర్చావేదికలో పాల్గొన్న వారి సందేహాలకు విశ్రాంత తహసీల్దార్ శంకరయ్య, సంబందిత రెవెన్యూ అధికారులు సమాధానాలు తెలియచేశారు. చర్చావేదికలో అన్నిమండలాల తహసీల్దార్లు, ప్రజలు, రైతులు, రైతుసంఘాల నాయకులు, సామాజిక కార్యకర్తలు, సీనియర్అధికారులు పాల్గొన్నారు.

## మాట తప్పిన హరీష్‌రావ్ ప్రజలకు క్షమాపణ చెప్పాలి

జనగామ టౌన్, ఆగస్టు 23 ప్రభాతవార్త :

రెండులక్షల రుణమాఫీ చేస్తే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని చెప్పి మాట తప్పిన హరీష్‌రావు ఇప్పటికైనా బేషరతుగా ప్రజలకు క్షమాపణ చెప్పాల్సిందేనని జనగామ మాజీ మున్సిపల్ చైర్మన్ వేమళ్ల సత్యనారాయణరెడ్డి అన్నారు. ఎమ్మెల్యే హరీష్‌రావు గురువారం జనగామ చౌరస్తాలో జరిగిన ధర్నాలో ముఖ్యమంత్రిపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ శుక్రవారం మాజీ మున్సిపల్ చైర్మన్ వేమళ్ల సత్యనారాయణరెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించి ఖండించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వం అన్నమాట ప్రకారం రెండులక్షల రుణమాఫీ చేసి నిరూపించుకుందని, హరీష్‌రావు రాజీనామా చేయాల్సి వస్తుందనే ఉద్దేశంతోనే తన పార్టీ కార్యకర్తలతో నాయకులతో దొంగతనంగా దొంగరైతు ధర్నా పెట్టారని విమర్శించారు. అసలైన రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తుంటే దొంగధర్నాలు, మాయమాటలతో హరీష్‌రావు పబ్బంగడుపుతున్నారన్నారు. రెండులక్షల రుణమాఫీచేస్తే హరీష్‌రావు తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని చెప్పి మాటతప్పారని, గుడిలో పాపపరిహారం చేసుకోని బేషరతుగా ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. రాహుల్‌గాంధీ ఇచ్చిన మాటప్రకారం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీని మూడు విడతలుగా చేసిందని, దీంతో రైతన్నలు సంబరాలు చేసుకుంటూ పాలాభిషేకాలు కూడా చేశారన్నారు. సాంకేతిక లోపాలు ఉంటే తప్ప రుణమాఫీ అందరు రైతులకు జరిగిందన్నారు. రైతుల మేలుచేయడం కోసమే ప్రత్యేక అధికారుల ద్వారా సమస్యలు పరిష్కరిస్తున్నట్లు తెలియచేశారు. సమావేశంలో యర్రమల్ల సుధాకర్, కంచరాములు పాల్గొన్నారు.



## పాడి పశువులు, పెరటికోళ్ల పెంపకంతో అధిక దిగుబడులు

రఘునాథపల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త :



మహిళా సంఘాల పాడి పశువులు, అరటి కోళ్లపెంపకం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చునని ఏపీఎం సారయ్య అన్నారు. మహిళా శక్తి కార్యక్రమాల్లో భాగంగా మండలంలోని కంచనపల్లిలోని ప్రియదర్శిని క్లస్టర్‌రైతు వేదికలో పాడిపశువు, పెరటికోళ్ల పెంపకంపై ఒక్కరోజు శిక్షణ ఇచ్చారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఏపీఎం మాట్లాడుతూ అదనపు ఆదాయం పొందాలంటే జీవనోపాదులు ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, అందుకు సంబంధించిన శిక్షణ ఆర్థిక వనరులను సంఘం ద్వారా ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. ప్రభుత్వం సంఘంలో ఉన్న సభ్యులకు ఉచితంగా రెండురాల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించిందన్నారు. ప్రమాదంలో ఏసంఘ సభ్యురాలైన మరణించినా ఆ సభ్యురాలు నామినికి రూ.10లక్షలు, సంఘంలో బ్యాక్ స్త్రీ నిధి అప్పు తీసుకొని ఏ సభ్యురాలు మరణం సంభవించినా ఆ సభ్యురాలు రెండులక్షల లోను భీమా వర్తిస్తుందన్నారు. అందుకుగాను ప్రతీ సభ్యురాలు తీసకున్న అప్పులను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని, రుణాలను సకాలంలో చెల్లించాలని సూచించారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి అశోక్, సీసీ సంపత్, వివో అధ్యక్షురాలు లలిత, నిర్మల, వీవోఏలు విజయ, సుజాత, వసంత, ఆర్.రాజేశ్వరి, బి.రాజేశ్వరి, లావణ్య, జ్యోతి, ఐలేష్, రైతులు పాల్గొన్నారు.

## విద్యుత్‌లైన్ సరిచేయాలని ఎమ్మెల్యేకు వినతి

రఘునాథపల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త :



నూతనంగా నిర్మించిన హై లెవల్ బ్రిడ్జితో తమ కష్టాలు తీరుతాయని అనుకుంటే కొత్త సమస్య ఏర్పడిందని మండలంలోని మేకలగడ్డ గ్రామంలో లో లెవల్ బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకోవడంతో ప్రభుత్వం హై లెవల్ బ్రిడ్జిని మంజూరు చేసింది. ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యంమో కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమో కానీ హై లెవల్ బ్రిడ్జి అనుకున్న దానికన్నా కస్తా ఎత్తుగా లేవడంతో అసలు సమస్య అక్కడే మొదలైందని, దీంతో వాహన చోదకులకు విద్యుత్‌లైను ఇబ్బందిగా మారిందని, దీనినీ వెంటనే సరిచేయాలని మాజీ ఎంపీటీసీ బానోతు భిక్షపతినాయక్ మాజీ జడ్పీటీసీ రాంబాబుతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరికి వినతిపత్రం అందచేశారు. కాగా, సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వెంటనే తగు పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన శ్రీరాములు

దేవరుప్పుల, ఆగస్టు 23 ప్రభాతవార్త :



మండలకేంద్రంలోనికారుపోతుల వెంకయ్య కుమార్తె వివాహం భార్గవి ఫంక్షన్‌హాల్‌లో జరగగా వివాహానికి మండలకాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములుహాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కాసారపు ధర్మారెడ్డి, తోటకూరి పాండు, కృష్ణ, రెడ్డిరాజుల రమేష్, దౌపాటి రవి, బోనగిరి యాకస్వామి, ఎస్సీ,ఎస్టీసెల్ మండల అధ్యక్షులు ఇనుముల నాగరాజు, భూక్య సజ్జన్‌నాయక్, పులిగిల్ల వెంకన్న, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు కొంగరి ఉమేష్, లోడంగి అశోక్, వీరస్వామి, సంగి కుమార్, భాషిపాక కుమార్ పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

బచ్చన్నపేట, ఆగస్టు 23 ప్రభాతవార్త :



మండలంలోని పోచన్నపేట గ్రామంలో ఇటీవల మృతిచెందిన గొర్రె శరమంద కుటుంబానికి ఆర్థికసహాయంగా పోతుల రాములు యాదవ్ రూ.5వేలు అందచేశారు. ఈకార్యక్రమంలో కొక్కలకొండ బాబు, బుడిగ రామచంద్రం, కనకరాజు, భిక్షపతి, నీల పాపయ్య, నరసింగ బాలయ్య, నరసింగ ఎలెప్లశ్, దత్తరపు లాజరు శ్రీపతి యాదగిరి, గొర్రె చంద్రం, గొర్రె దేవదాసు పాల్గొన్నారు.

# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## మాట ఇచ్చాం - పంట రుణమాఫీ చేశాం

### -కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి

చెన్నారావుపేట, ఆగస్టు 23, ప్రభాతవార్త



ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకే అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పంట రుణమాఫీ చేసి తీరిందని కిసాన్ సెల్ మండల అద్యక్షుడు సంపత్ రెడ్డి అన్నారు.శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ రుణమాఫీ హామీ నెరవేర్చడంతో బిఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేక కడుపుమంటతో రాజకీయ లబ్ధి కోసం ధర్నాలు చేస్తున్నరన్నారు.పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ నాయకులకు ఆనాడు రైతుల బాధలు కపబడలేదా? అని ప్రశ్నించారు.ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం కనీసం 50వేల రూపాయలు అయిన మాఫీ చేయలేదన్నారు.నేడు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో హామీ ప్రకారం రైతులకు 2లక్షల రూపాయల హామీ నెరవేర్చిందని సాంకేతిక సమస్యలతో రుణమాఫీ కానీ వారు ఆందోళన చెంది మోసపూరిత బిఆర్ఎస్ పార్టీ నాయకుల మాటలు విని ఆగం కావోద్దని అర్హత ఉండి రుణమాఫీ జరగని రైతులు స్థానిక వ్యవసాయ శాఖాధికారి కార్యాలయానికి వెళ్లి దరఖాస్తు అందించాలన్నారు.

## కోనాపురంలో మెగా వైద్య శిబిరం

చెన్నారావుపేట, ఆగస్టు 23, ప్రభాతవార్త



జిల్లా కలెక్టర్ సత్యశారద ఆదేశానుసారం ప్రభుత్వ వైద్య కళాశాల నర్సంపేట ఆధ్వర్యంలో మండల పరిధిలోని కోనాపురం గ్రామ పంచాయతీ ఆవరణలో శుక్రవారం ప్రత్యేక వైద్య నిపుణుల ద్వారా మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరాన్ని స్థానిక నర్సంపేట జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఐ.ప్రకాష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ ఐ.ప్రకాష్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకొని మీకు ఉన్న ఆరోగ్య సమస్యలను పరీక్షించుకొని తగిన సలహాలు వైద్యం తీసుకోవాల్సిందిగా ప్రజలను కోరారు.అలాగే వర్షాకాలంలో వచ్చే వ్యాధులను వాంతులు విరేచనాలు, జ్వరాలు తదితరుల వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలను కోరారు.ఈ వైద్య శిబిరంలో 164 మందిని పరీక్షించి మందులు పంపిణీ చేయడం జరిగిందని వారు తెలిపారు. క్యాంపు ఇన్చార్జి డాక్టర్ మురళీ, ఎంపీడీవో శ్రీవాణి, స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్.బి.సరోజ, ప్రభుత్వ వైద్య కళాశాల నర్సంపేటలోని ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ రాజునాయక్, ఇతర వైద్యులు, సిహెచ్ఓబి భద్రయ్య, బి.మహేందర్ రెడ్డి, తండ విజయ్ కుమార్, జయరాజు, శ్రీధర్ రాజు, ఎడ్ల నారాయణ రెడ్డి, కాసుల తిరుమలేష్, నర్సింహారావు, రాజ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులపై సిబ్బంది దృష్టి పెట్టాలి

### -సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

దుగ్గొండి, ఆగస్టు 23, ప్రభాతవార్త

ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా పరిషత్ సిఈఓ జిల్లా ఇన్చార్జి పంచాయతీ అధికారి రామ్‌రెడ్డి అన్నారు.మండలంలోని నాచినపల్లి గ్రామంలో శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన ముందుగా గ్రామంలో ఉచిత వైద్య శిబిరంను పరిశీలించారు.గ్రామాల్లో డ్రైనేజీ కాలువలు పారిశుద్య పనులపై సిబ్బంది దృష్టి పెట్టాలన్నారు.గ్రామంలో గుంతల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు.పోచమ్మ గుడి వద్ద అయిల్ బాల్స్ వేయించారు.దోమలు రాకుండా దోమల తెరలు వాడాలన్నారు. ఎంపిడిఓ, డాక్టర్ అరుంధతి, ఎంపిఓ శ్రీధర్ రాజ్, పంచాయతీ కార్యదర్శి ఆనంద్ కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# గోదాముల నిర్మాణంతో తీరనున్న రైతుల కష్టాలు

**-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

*నర్సంపేట, ఆగష్టు 23, ప్రభాతవార్త*

గోదాముల నిర్మాణంతో నియోజకవర్గ రైతుల కష్టాలు తీరనున్నాయని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. శుక్రవారం నాబార్డు వారి సహకారంతో డీసీసీ బ్యాంకు వరంగల్ ఆధ్వర్యంలో నిర్మించిన 300మెట్రిక్ టన్నుల గోదాములను కమ్మపల్లి, ఇటుకాలపల్లి నందు మరియు పీఏసీఎస్ ప్రధాన కార్యాలయం నర్సంపేటలో నూతన షాపింగ్ కాంప్లెక్స్ భూమి పూజల కార్యక్రమానికి మరియు గోదాముల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిలుగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి చేతుల మీదుగా పీఏసీఎస్ అధ్యక్షులు బొబ్బాల రమణారెడ్డితో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పీఏసీఎస్ వారు నిర్మించిన గోదాముల వల్ల రైతులకు సకాలంలో ఎరువుల బస్తాలు అందించడం మరియు ధాన్యం నిలువ చేసుకునుటకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా సహకార అధికారి ఎం.నీరజ ఆడిటు ఆఫీసర్



మనోహర్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ తోట శ్రీనివాస్ అదేవిధంగా నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి తక్కెళ్లపల్లి రవీందర్ రావు మరియు పట్టణ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్, నర్సంపేట మండల పార్టీ అధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్, పీఏసీఎస్ సంఘ ఉపాధ్యక్షులు మెర్గు శ్రీనివాస్ గౌడ్, పాలకవర్గ సభ్యులు పాల్వాయి రాము, దొంగల వెంక టమ్మ, బానోతు లక్ష్మణ్, మోరాల మోహన్ రెడ్డి, బైరి జనార్ధన్ రెడ్డి, గుజ్జుల మాధవ రెడ్డి, పెసరు సాంబరాజ్యం, మిట్టగడుపుల సుప్రజ, కోమాండ్ల రాజిరెడ్డి, తిరుపతి పాల్గొన్నారు.

## జాతీయ అంతరిక్షం దినోత్సవం

*నర్సంపేట, ఆగష్టు 23, ప్రభాతవార్త*



ఉన్నత విద్యా ప్రమాణా లను పెంచుకుంటూ శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృ ద్దిని సాధించాలని బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సి పాల్ పెరుమాండ్ల రాజేంద్ర ప్రసాద్ అన్నారు. జాతీయ అంతరిక్ష దినోత్సవ సందర్భంగా లక్నేపలిల శివారులోని బాలాజీ టెక్నో స్కూల్లో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఇప్పటికే ప్రపంచ దేశాల్లో భారతదేశం ఎంతో ప్రగతిని సాధించిందని వారు తెలిపారు. పాఠశాల దశ నుండే శాస్త్ర విజ్ఞానంలో ఆసక్తిని కనపరచాలని అదేవిధంగా దేశానికి, ప్రపంచానికి వన్నె తెచ్చే గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని వారికి సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులందరికీ చంద్రయాన్-3ని ప్రయోగించిన తీరును, వాటి పని విధానాన్ని గురించి డిటిజిల్ ద్వారా చూపించారు. ఈ సందర్భంగా విద్యార్థని, విద్యార్థులకు చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. ఈ ఉత్సవాలను పురస్కరించుకొని ఎన్‌సిసి 10వ బెటాలియన్ సూచనల మేరకు ఎస్ఎస్‌సిడి ఆక్టివిటీలో భాగంగా ఎన్‌సిసి థర్డ్ ఆఫీసర్ ఎండి. రియాజుద్దీన్ నేతృత్వంలో ఎన్‌సిసి విద్యార్థులు అపూర్వమైన విన్యాసాలను ప్రదర్శించి పలువురిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు, పలువురు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సఖి కేంద్రం సేవలపై మహిళలకు అవగాహన

*చెన్నారావుపేట, ఆగష్టు 23, ప్రభాతవార్త*

మండలంలోని పాపయ్యపేట, జల్లి గ్రామాలలోని గ్రామైఖ్య సంఘాల మహిళ సభ్యులతో సఖి సెంటర్ వరంగల్ వారు శుక్రవారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా సఖి సెంటర్ కేస్ వర్కర్‌లు తిరుమల, స్వప్న మాట్లాడుతూ మహిళల, బాలికల రక్షణ భద్రత కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సఖి సెంటర్లను నడిపిస్తున్నాయని తద్వారా బాధిత మహిళలకు కౌన్సిలింగ్ పోలీస్ సహాయము, న్యాయ సహాయము, వైద్య సహాయము, తాత్కాలిక వసతి వంటి సేవలను ఉచితంగా 24 గంటలు అందుబాటులో ఉంటూ అందిస్తామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో బయటకు రాలేని మహిళలు మహిళ హెల్ప్ లైన్ 181 కాల్ చేసినట్లయితే రెస్క్యూ చేయడం జరుగుతుందని చెప్పారు. అలాగే టోల్ ఫ్రీ నెంబర్స్ 100, 181, 1098, 14567 వంటి వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీసీలు, వివోఏలు, గ్రామైక్య మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక రంగాల్లో రాణించాలి

*నల్లబెల్లి, ఆగష్టు 23, ప్రభాతవార్త*



విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించి తమ భవిష్యత్తును ఉజ్వల ంగా మలుచు కోవాలని నందిగామ జడ్పిహెచ్ఎస్ పాఠ శాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.అనురాధ అన్నారు. శుక్రవారం వరంగల్ జిల్లా సైన్స్ ప్రాంతీయ కేంద్రం వారిచే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవమును నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ గత సంవత్సరం ఆగస్టు 23న చంద్రయాన్-3 కార్యక్రమం విజయవంతం కావడంలో మనదేశ శాస్త్రవేత్తల కృషి అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వాహణలో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన వకృత్వ, వ్యాసరచన, పెయింటింగ్ విభాగాలలో విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అభినవ్ కాంబ్లే, సీనియర్ ప్రాజెక్టు అసోసియేట్ పి.రామునాయక్, ఉపాధ్యాయ వృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

*నల్లబెల్లి, ఆగష్టు 23, ప్రభాతవార్త*



సీజనల్ వ్యాదులు నివారించడంలో గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపిడివో నర్సింహమూర్తి అన్నారు. జ్వరాలు రాకుండా పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ మహంత్, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, పంచాయతీ కార్యదర్శి సరస్వతి, సిబ్బంది, పాల్గొన్నారు.

## మండల స్థాయి కవిత పోటీలు

*నల్లబెల్లి, ఆగష్టు 23, ప్రభాతవార్త*

నల్లబెల్లి మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న 8, 9, 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఈ నెల 29వ తేదిన తెలుగు బాష దినోత్సవం గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా కవిత పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య మాట్లాడుతూ విద్యార్థి విద్యార్థులు రాసినటువంటి కవితలను ఈ నెల 31వ తేదిలో లోపు హెచ్.నెం: 1-83, గ్రామము: పోస్టు రంగాపురం, మండలం నల్లబెల్లి, జిల్లా వరంగల్, పిన్ 506350 అనే చిరునామాకు పోస్టు ద్వారా పంపించవలసి ఉంటుందని ఇట్టి పోటీలలో గెలుపొందినటువంటి విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు మెమోంటోలు, శాలువాలతో ఘనంగా సత్కరించటం జరుగుతుందన్నారు. నోట్ ఏ4 సైజ్ ఒక్క పేపర్ నందు మాత్రమే కవిత రాయవలసి ఉంటుంది. వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల యొక్క జాబితాను ధృవీకరించ వలసి ఉంటుంది. కావున ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

# నర్సంపేట వార్త



**నర్సంపేట, నల్లబెల్లి, చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## పేదల పెన్నిధి బహుజన వీరుడు పాపన్న గౌడ్

**-మోకుదెబ్బ రమేష్ గౌడ్**

*నర్సంపేట, ఆగష్టు 23, ప్రభాతవార్త*



పేదల పెన్నిధి, దళిత బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని గౌడ జనహక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ అన్నారు. నర్సంపేట మండలం సర్వపురం గ్రామంలోని రేణుక ఎల్లమ్మ ఆలయం ఆవరణలో మోకు దెబ్బ జిల్లా కమిటీ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ ఛత్రపతి శివాజీకి సమాకాలీకుడు, తొలి విప్లవవీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని పేర్కొన్నారు. పాపన్న తన 12 మంది స్నేహితులతో 12 వేల మంది సైన్యాన్ని తయారు చేసి 21 కోటలు జయించాడని వివరించారు. సర్దార్ పాపన్న స్ఫూర్తితో బహుజనుల రాజ్యాధికారం కోసం ఉద్యమించాలన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ట్యాంక్ బండ్‌పై వెంటనే ప్రతిష్టించాలని, నీరా ప్రాజెక్టు తాడి కార్పొరేషన్‌కు అప్పగించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 25న నర్సంపేట పట్టణంలో జరిగే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతికి అధిక సంఖ్యలో బహుజనులు, గీత కార్మికులు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగ సంఘాలు, మహిళ సంఘాలు, విద్యార్థి సంఘాలు, ప్రజా స్వామిక వాదులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మోకుదెబ్బ జిల్లా అధ్యక్షుడు గోపగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర నాయకులు మచ్చిక రాజు గౌడ్, శీలం వీరన్న గౌడ్, మద్దెల సాంబయ్య గౌడ్, ఉపాధ్యక్షులు జూలూరి హరిప్రసాద్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోడిగే మల్లేశం గౌడ్, డివిజన్ అధ్యక్షులు కందుల శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నాంపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, పట్టణ అధ్యక్షులు గండి గిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు నూతన సాంకేతిక పరిజ్ఞానంను పెంపొందించుకోవాలి

*దుగ్గొండి, ఆగష్టు 23, ప్రభాతవార్త*

విద్యార్థులు నూతన సాంకేతిక పరిజ్ఞానంను పెంపొందించుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎలుగొండ రామస్వామి అన్నారు. మండలం కేంద్రం జిల్లా పరిషత్ హైస్కూల్లో శుక్రవారం జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు క్విజ్ వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా టివిద్వారా అంతరిక్ష కార్యక్రమంను విడియో ద్వారా విద్యార్థులకు చూపెట్టారు. రాకెట్‌ను ఎలా తయారు చేయాలి చార్ట్స్‌ని ప్రదర్శించడం జరిగింది. అంతరిక్ష యానంలో సాధించిన విజయాలను విద్యార్థులు అవగాహన కల్పించారు. అంతరిక్షం యానం వల్ల మానవజాతికి ఎలాంటి ఉపయోగం జరుగుతుందో అవగాహన కల్పించారు. రాబోయే కాలంలో భూమిపై మానవజాతి మనుగడ కష్టమైన సందర్భాంలో చంద్రుని ఒక మజిలిగా ఉపయోగించుకోవడానికి వీలవుతుందా లేదా అంచనా వేయడానికి అదేవిధంగా అంతరిక్షంలో వివిధ గ్రాహలపైకి వెళ్లాడానికి చంద్రుడు పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కిరణ్ కుమార్, లిలావతి, రజిని, బొమ్మిలాల్, అజిజ్, అహ్మద్, కరుణ, విజయలక్ష్మి, మహేష్ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.



# బీసీ ఉద్యమంలో న్యాయవాదులు ప్రధాన పాత్ర పోషించాలి

భూపాలపల్లి బ్యూరో, ప్రభాతవార్త

బీసీ ఉద్యమంలో న్యాయవాదులు ప్రధాన పాత్ర పోషించాలని ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు సాయిని నరేందర్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్‌లో ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్ అధ్యక్షతన ఈనెల 25న హైదరాబాద్‌లోని మసాబ్ ట్యాంక్ ఆడిటోరియంలో జరిగే ఓబీసీ న్యాయవాదుల సదస్సుకు సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం విడుదల చేశారు. ఈసందర్భంగా నరేందర్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్ధించి 75 ఏళ్లు గడచినా మండల్ కమీషన్ నివేదిక సమర్పించి 40 ఏండ్లు దాటినా బీసీలకు న్యాయం జరగటం లేదన్నారు. తరతరాలుగా సేవ చేస్తున్న బీసీలను ఈ దేశ పాలకులు అన్నిరంగాల్లో అణచివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీల



సమస్యలపై ఈనెల 25న జరిగే సదస్సుకు ఓబీసీ న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. బీసీలకు రిజర్వేషన్ పెంచినప్పుడల్లా జనగణన లేదని కోర్టులు అడ్డుపడుతున్నాయని, బ్రిటిష్ పాలనలో 1931లో జరిగిన బీసీ జనగణన తర్వాత ఇప్పటి వరకు భారతదేశంలో జనగణన చేయకుండా బీసీ వాటాకు ఆధిపత్య వర్గాలతో నిండిన రాజకీయ పార్టీలు అడ్డుపడుతున్నాయన్నారు. పార్టీలు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక మాట, అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట మాట్లాడుతూ బీసీ సమాజాన్ని మోసం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు కామారెడ్డి డిక్లరేషన్‌లో పొందుపరచిన బీసీ కులజనగణన జరిపి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కూనూరు సురేష్‌కుమార్, కోశాధికారి సంగం రవీందర్, ఈసీ మెంబర్లు నీలం ప్రశాంత్, వేషాల అనిల్, న్యాయవాదులు రజనీకాంత్, కందుల సుధారాణి, రావుల రమేష్, పులి వసుందర్, స్వామి, రాజుకుమార్, సతీష్, రమేష్ పాల్గొన్నారు.

## ఓపెన్‌కాస్టు గనిగా మార్చే కుట్రలను మానుకోవాలి

కోల్‌బెల్ట్, ఆగష్టు 23, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియాలో కేటికే 3ఏ అండర్‌గ్రౌండ్ గనిని ఓపెన్‌కాస్టు గనిగా మార్చేందుకు యాజమాన్యం కుట్రలు చేస్తున్నందున మానుకోవాలని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య డిమాండ్ చేశారు. భూపాలపల్లి పట్టణంలోని బాతాల రాజు భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం కేటికే 2, 3 అండర్‌గ్రౌండ్ గనులు మంచి లాభాలతో నడుస్తున్న క్రమంలో స్వార్థ ప్రయోజనాల కోసం ఆంధ్ర కాంట్రాక్టర్లతో కుమ్మక్కై భూపాలపల్లి ప్రాంతాన్ని బొందలగడ్డగా మార్చివేయటం జరిగిందన్నారు. గత పాలక బిఆర్ఎస్ ప్రభుత్వం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అభివృద్ధి పథంలో నడుస్తుందని ఇక్కడి ప్రజలు భావించగా ఎలాంటి పరిశ్రమలను నెలకొల్పకుండా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంచారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ ప్రజా కార్మిక వ్యతిరేక విధానాల పైన తెలంగాణ ఉద్యమ నేత కోదండరాం సార్ నాయకత్వంలో ఓపెన్‌కాస్టులకు వ్యతిరేకంగా పోరాటం చేయటం జరిగిందన్నారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే 3ఏ అండర్‌గ్రౌండ్ గనిని ఓపెన్‌కాస్టు గనిగా మార్చే విధానాన్ని రద్దు చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు మిట్టపల్లి కుమారస్వామి, నీరటి రాజన్న, దేవి సత్యం, జైపాల్‌సింగ్, వెంగళ కనకన్న, దాసరి జనార్ధన్, కాసర్ల ప్రసాద్‌రెడ్డి, నామాల శ్రీనివాస్, శ్రీధర్, బేగ్, రాళ్లబండి బాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-సిఐ క్రాంతికుమార్**

పరకాల, ఆగస్టు 23,ప్రభాతవార్త



ఉత్తర భారతదేశం నుంచి దొంగలు వచ్చారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పరకాల సీఐ క్రాంతికుమార్ కోరారు. ఈ సందర్భంగా సిఐ క్రాంతికుమార్ మాట్లాడుతూ ఒంటి మహిళలు, వృద్ధులు ఉన్న ఇళ్లపై నేరస్తులు దృష్టిపెట్టే అవకాశం ఉందని తెలిపారు. అపరిచిత వ్యక్తులు వచ్చినా, అనుమానాస్పదంగా ఎవరైనా సంచరించినా వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లినప్పుడు పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రయాణాల్లో సైతం జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మీ వస్తువులు అపహరణకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బస్సుల ఎక్కేటప్పుడు, రోడ్డుపై నడిచే సమయాల్లో చైన్ స్నాచింగ్‌లకు కూడా పాల్పడిన సంఘటనలు ఉన్నాయన్నారు. ఇంటి తలుపులు, తాళాలు, సెంట్రల్ లాకింగ్ సిస్టమ్ జాగ్రత్తగా చూసుకోవాలని సిఐ సూచించారు. దీంతో పాటు బంగారు నగలకు మెరుగు పెడుతామని కూడా మోసం చేస్తారని జాగ్రత్తగా ఉండాలని కోరారు.

## పదవీ కాలం ముగిసినా... ఎదురు చూపులేనా..?

**-స్థానిక ప్రజాప్రతినిధులకు అందని గౌరవ వేతనం**

**-8 నెలలుగా ఎంపిటిసి, ఎంపిపి, జడ్పిటిసిల అవస్థలు**

పరకాల- ప్రభాతవార్త:

పదవీ కాలం ముగిసినా ప్రజాప్రతినిధులకు గౌరవ వేతనం అందడం లేదు. కొత్త ప్రభుత్వం ఏర్పాటై 8 నెలలు గడుస్తున్నా ఎంపిపి, ఎంపిటిసి, జడ్పిటిసిలు గౌరవ వేతనం అందుకోకుండానే పదవీకాలం ముగిసిపోయింది. బిఆర్ఎస్ ప్రభుత్వానికి ముందు ప్రజాప్రతినిధులకు నామమాత్రపు వేతనాలు అందేవి. కేసిఆర్ సీఎంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రజాప్రతినిధులకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలని భావించారు. ఎంపిటిసిలకు నెలకు రూ. 750 ఉన్న గౌరవ వేతనాన్ని రూ.5వేలు, ఎంపిటిసిలకు రూ.1500 నుంచి రూ.10 వేలు, జడ్పిటిసిలకు రూ.2.250ల నుంచి రూ.10 వేలకు పెంచారు. ప్రభుత్వ ఉద్యోగులకు పిఆర్‌సి పెరిగిన నేపథ్యంలో మరోసారి వారి వేతనాలను 30 శాతం పెంచాలని కేసిఆర్ సంకల్పించి పెంచారు. దీంతో రూ.5వేలు ఉన్న ఎంపిటిసిల గౌరవ వేతనం రూ.6500లకు, జడ్పిటిసి, ఎంపిపిలకు రూ.5వేలు ఉన్న గౌరవ వేతనాన్ని రూ.13 వేలకు కేసిఆర్ ప్రభుత్వం పెంచింది. అప్పటి వరకు రూ.7500 గౌరవ వేతనం సకాలంలో అందించేవారు. సమైక్య పాలనలో నామమాత్రపు జీతానికి పరిమితమైన ప్రజాప్రతినిధులు కేటిఆర్ పాలనలో గౌరవ వేతనం ప్రకటించి వారి కష్టానికి తగినట్లు వేతనాలు అందించడంపై ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

-ప్రభుత్వం మారిన అందని వేతనాలు...

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలైనా ప్రజాప్రతినిధులకు వేతనాలు రావడం లేదు. కాగా గౌరవ వేతనం పొందకుండానే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిటిసి, జడ్పిటిసి, ఎంపిపిలు పదవీ నుంచి దిగిపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు జరిగినప్పటి నుంచి ఒక్క రూపాయి కూడా గౌరవ వేతనం అందుకోకపోవడంతో ప్రభుత్వంపై ఎంపిపి, ఎంపిటిసి, జడ్పిటిసిలు గుర్రుగా ఉన్నారు. గత ప్రభుత్వం తమకు గౌరవ వేతనం అందించి, తగిన గుర్తింపును అందించిందని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తమ గౌరవ వేతనాలను నిలిపివేసిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఎంపిపి, ఎంపిటిసి, జడ్పిటిసిల పదవీకాలం ముగియడంతో 8 నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు తమకు వస్తాయా..? రావా...? అనే సందిగ్ధంలో ఉన్నారు. గౌరవ వేతనం అందకపోవడంపై మాజీలు కాంగ్రెస్ సర్కారు పాలనపై ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి గౌరవ వేతనాలు పొందలేదు. జులై 4వ తేదిలో పదవీ కాలం ముగిసి వీరంతా మాజీ ప్రజా ప్రతినిధులు అయినా నేటికి వేతనాలు చెల్లింపు ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



జయశంకర్ వార్త

జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

## మహిళా కార్మికులపై వేదింపులకు ప్రత్యేక సెల్

కోల్‌బెల్ట్, ఆగష్టు 23, ప్రభాతవార్త

సింగరేణిలో పనిచేస్తున్న మహిళా కార్మికులపై అంతర్గతంగా జరుగుతున్న సెక్సువల్ వేదింపులకు అరికట్టడం కోసం సింగరేణి సీఎండీ ఎన్ బలరాం సర్క్యులర్ జారీ చేశారు. ఈ మేరకు సీఎండీ కార్యాలయం నుండి సర్క్యులర్ విడుదల చేశారు. మహిళా కార్మికులు తమపై అంతర్గతంగా వేదింపులకు గురి చేస్తున్న వారిపై పిర్యాదు చేయడానికి అన్ని ఏరియాలలో జీఎంలు అంతర్గత కంప్లైంట్ కమిటీలను ఏర్పాటు చేసి వారి పేర్లు ఫోన్ నెంబర్ అన్ని గనుల వద్ద నోటీస్ బోర్డులలో పెట్టాలని ఆదేశించారు.

## జిల్లా కేంద్రంలో బంద్ ప్రశాంతం

భూపాలపల్లి బ్యూరో, ప్రభాతవార్త

హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో బంగ్లాదేశ్ దాడులకు నిరసనగా చేపట్టిన బంద్ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో శుక్రవారం ప్రశాంతంగా ముగిసింది. హిందూ ఐక్యవేదిక పిలుపు మేరకు పట్టణంలోని వ్యాపార, వాణిజ్య సంస్థలతో పాటు విద్యా సంస్థలు, పలు వ్యాపారులు మద్దతు ప్రకటించి బంద్ పాటించారు. ఈ కార్యక్రమంలో పలువురు హిందూ ఐక్య వేదిక నాయకులు పాల్గొన్నారు.

## జీఎంను సన్మానించిన ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ నాయకులు

కోల్‌బెల్ట్, ఆగష్టు 23, ప్రభాతవార్త



సింగరేణి కాలరీస్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ భూపాలపల్లి ఏరియా బ్రాంచీ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఏరియా జనరల్ మేనేజర్ సయ్యద్ హబీభ్‌హుస్సేన్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి సన్మానం చేశారు. కార్యక్రమంలో భాగంగా అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంవి రావు నూతనంగా ఎన్నికైన ఆఫీస్ బేరర్లను జీఎంకు పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడిపె చక్రపాణి, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ బత్తుల వెంకటేశ్వర్లు, బ్రాంచీ సెక్రటరీ మండల శ్రీనివాస్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఓరం లక్ష్మణ్, జాయింట్ సెక్రటరీ దాసారపు సంజీవరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కొర్చేర్ల రవికుమార్, పుల్యాల తిరుపతి, రోంటాల రవి, రేణుకుంట్ల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేర రహిత సమాజ నిర్మాణం కోసం

భూపాలపల్లి బ్యూరో, ప్రభాతవార్త

కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకురావడం ద్వారా నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమని, నేర నిరూపణలో సిసి కెమెరాలు చాలా కీలకంగా పనిచేస్తాయని భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావులు అన్నారు.. శుక్రవారం మండలంలోని రంగాపూర్ గ్రామంలో గ్రామస్థుల సహకారంతో ఏర్పాటుచేసిన 50 సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఐకమత్యంతో కలిసిమెలిసి ఉండాలన్నారు. గ్రామ అభివృద్ధికి అవసరమయిన నిధులను కేటాయించేందుకు సిద్దంగా ఉన్నట్లు తెలిపారు. అపరిశృత సమస్యల గురించి నివేదికలు తయారు చేయాలన్నారు. పెద్దమొత్తంలో సీసీకెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చిన గ్రామ ప్రజలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అభినందించారు. ఎస్పీ మాట్లాడుతూ..సీసీ కెమెరాల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, గ్రామంలో ఏ చిన్న సంఘటన జరిగినా సీసి కెమెరాల ద్వారా వెంటనే తెలుసుకోవచ్చన్నారు. సీసీ కెమెరాలు మరింత భద్రత కల్పిస్తాయని కేసుల ట్రయల్ సమయంలో సీసీ కెమెరాలు సాక్ష్యంగా ఉపయోగపడుతున్నాయని తెలిపారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేందుకు దాతలు ముందుకు రావాలని, ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకోవాలని కోరారు. కెమెరాల ఏర్పాటుకుకృషి చేసిన డిఎస్‌పి సంపత్ రావు, చిట్యాల సీఐ మల్లేష్, ఎస్ఐ అశోక్‌లని ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మార్కెట్ వైస్ చైర్మన్ రఫీ, బలుగురు సంతోష్‌రావు మాజీ పిఏసిఎస్ చైర్మనన పొలినేని లింగ్రావు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన చట్టాల అమలుకు ప్రజాభిప్రాయ సేకరణ

## -నూతన ఆర్‌వోఆర్ చట్టం

## కమిటీ సభ్యులు సునిల్



మహబూబాబాద్,ఆగస్టు23,ప్రభాతవార్త

నూతన చట్టాల అమలుకై ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించడం జరుగుతుందని ధరణి, నూతన ఆర్‌వోఆర్ చట్టం కమిటీ సభ్యులు సునిల్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నూతన ఆర్‌వోఆర్ చట్టంపై జిల్లా అధనపు కలెక్టర్‌లు లేనిన్‌వత్స వ్‌టోప్పో, డేవిడ్‌లో వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్‌తో కలసి హాజరయ్యారు. ఈ సందర్భంగా భూమి సునిల్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టబోయే నూతన ఆర్‌ఓఆర్ చట్టం రూపకల్పనలో ప్రజలు, రైతులు, సీనియర్ అధికారుల నుండి అభిప్రాయ సేకరణ తీసుకోవడం జరుగుతుందన్నారు. రైతుల సౌకర్యార్థం ఈ నూతన చట్టాన్ని రూపొందించడం జరుగుతుదన్నారు. ప్రతి గ్రామానికి సంబంధించి హక్కుల రికార్డు తయారుచేయడం, ఏ సమయంలో ఏ విధంగా భూమి కొనుగోలు తదితర విషయాలకు సంబంధించి వివరాలు ఎప్పటికప్పుడు రికార్డుల్లో నమోదు చేయడం తదితర అంశాలను రాష్ట్ర ముఖ్యమంత్రి, రెవెన్యూ మంత్రి కలసి నిర్ణయం తీసుకొనున్నట్లు తెలిపారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ మాట్లాడుతూ ప్రస్తుతం 80శాతం వరకు జిల్లాలో భూసమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారాలు నూతన చట్టాల ద్వారా అమలు జరుగుతుంద న్నారు. సమావేశంలో పాల్గొన్న రైతులు, వివిధ వర్గాల ప్రజలు, ఆర్డివో నర్సింహారావు, న్యాయవాది సురేష్, రైతు ఏనుగు వెంకట్‌రెడ్డి, మల్లయ్య, బోడ రమేష్, ఐలమల్లు, మార్నేని వెంకన్న, తహశీల్దారు భగవాన్‌రెడ్డి తదితరులు వారి అభిప్రాయాలను వ్యక్తపరిచారు. అధనపు కలెక్టర్ డేవిడ్ పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా రైతులకు ప్రజలకు అవగాహన కల్పించారు. జిల్లాస్థాయిలో వచ్చిన అభిప్రాయాలను రాష్ట్రానికి పంపడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల తహశీల్దార్లు, రైతులు, అధికారులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల**

# గిరిజన సంక్షేమ శాఖ జిల్లా అధికారిని సస్పెండ్ చేయాలి

## -అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న అధికారి

## -ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్

మహబూబాబాద్,ఆగస్టు23,ప్రభాతవార్త



అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న గిరిజన సంక్షేమశాఖ జిల్లా అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలని ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ జిల్లా కార్యాలయంలో సాధారణ ట్రాన్స్‌ఫర్‌లు జరిగినా కొందరు అధికారులు వెళ్లకుండా జిల్లా కార్యాలయంలోనే తిష్ట వేసుకున్నారన్నారు. అటువంటి వ్యక్తులు గత పది సంవత్సరాల నుండి ఇక్కడే పనిచేస్తూ అధికారులకు, ఉద్యోగులకు తప్పుడు సమాచారం ఇస్తున్నారని ఆరోపించారు. మరికొంతమంది హాస్టల్ వర్కర్లు జిల్లా కార్యాలయంలో అవసరానికి మించి ఉద్యోగులు పనిచేస్తున్నారన్నారు. జిల్లా కార్యాలయంలో ఐటిడిఏ పిఓ పేరు చెప్పుకుంటూ తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగితో బేరసారాలు మాట్లాడుకోవాలని అంటున్నారని అన్నారు. ఆదాయానికి మించిన ఆస్తులు సంపాదించిన అవినీతి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిపై వెంటనే ఏసిబి దాడులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు భీమానాయక్, హత్తిరాంనాయక్, మంగిలాల్‌నాయక్, సాయినాయక్, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు అంతరిక్ష పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

బయ్యారం,ఆగస్టు23,ప్రభాతవార్త



ప్రతి విద్యార్థి విద్యార్థి దశ నుండే శాస్త్ర, సాంకేతిక, అంతరిక్ష పరిజ్ఞానాన్ని పెంపొందించుకో వాలని జెడ్పిహెచ్ఎస్ కొత్తపేట ప్రధానోపా ధ్యాయులు వెంకటేశ్వర్లు విద్యార్థులకు సూచించారు. శుక్రవారం మండలంలోని కొత్తపేట జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో అంతరిక్ష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా విద్యార్థులు తయారుచేసిన చంద్రయాన్3 మోడల్, ప్రత్యేక హ్యోమగామి వేశాధారణలో అలరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అంతరిక్ష పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, భావిభారత శాస్త్రవేత్తలుగా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాద్యాయులు వెంకటాచార్యులు, సైన్స్ టీచర్ ప్రకాష్‌రెడ్డి, నహెద్, సరస్వతి, గోవర్ధన్, అద్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# క్షయవ్యాది నివారణకై కృషిచేయాలి

మహబూబాబాద్,ఆగస్టు23,ప్రభాతవార్త



క్షయ వ్యాది నివారణకై ప్రతి ఒక్కరు కృషిచేయాలని సబ్‌యూనిట్ అధికారి వడ్డెబోయిన శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం యుపిఎస్‌సి మహబూబాబాద్ నందు నిర్వహించిన క్షయవ్యాది నివారణ పరీక్షలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటి పరిధిలోని అంబేద్కర్‌నగర్, గుమ్ముడూర్, బెస్తబజార్ సబ్‌సెంటర్ల పరిధిలో సేకరించిన 51తెమడ కప్పులను ప్రభుత్వ ఆసుపత్రిలోని టిహబ్‌లో పరీక్షించి పాజిటివ్ అని తెలితే ఉచితంగా మందులు అందజేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా స్థానిక రెడ్యానాయక్ కాలనీలో ఫ్రైడే డ్రైడే నిర్వహించి దోమలను అరికట్టేందుకు తిమోపాస్ బ్లీచింగ్ ఫౌడర్‌ను చల్లినట్లు తెలిపారు. అలాగే డెంగ్యూ పాజిటివ్ వచ్చిన జిలకర్ర వినయ్ అనే వ్యక్తిని పరీక్షించి తగు జాగ్రత్తలు, సలహాలు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్మయి, ఏఎన్‌ఎంలు విజయకుమారి, సుమలత, హెల్త్ అసిస్టెంట్ శ్రీహరి, ఆశాలు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటం ఆడోద్దు

## -జిల్లా వైద్యాధికారి డాక్టర్ మురళీధర్

మరిపెడ,ఆగస్టు23,ప్రభాతవార్త

విద్యార్థిని విద్యార్థుల జీవితాలో వార్డెన్‌లు చెలగాటం ఆడకుండా నాణ్యమైన భోజనం, విద్యను అందించేలా కృషిచేయాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ మురళిధర్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటి పరిధిలోని మహాత్మజ్యోతిబాపులే పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. హాస్టల్‌లో ఉన్న వంటశాల, స్టోర్‌రూం, డైనింగ్‌హాల్, పరిసరాలను పరిశీలించారు. అదేవిధంగా పాఠశాలలో ఉన్న విద్యార్థులతో ఆరోగ్య సమ్యలు ఎమైనా ఉన్నాయా లేవా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాదులు దరిచేరకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పిల్లలకు కాచి చల్లార్చిన నీటిని మాత్రమే ఇవ్వాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. విద్యార్థులు భోజనానికి ముందు సబ్బుతో కాళ్లు,చేతులు శుభ్రం చేసుకోవాలన్నారు. అద్యాపక బృందం సమయపాలన పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పొగ్రాం అధికారి డాక్టర్ సుదీర్‌రెడ్డి, డాక్టర్ రవి, ఎంపిడివో విజయ, డిపిఎంవో వనకర్‌రెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్ కృష్ణ, ఏఎన్‌ఎం సరళ, సాయికృష్ణ, ప్రిన్సిపల్, అద్యాపక బృందం పాల్గొన్నారు.



# కుమారుని మృతిని తట్టుకోలేక తల్లి హఠాన్మరణం

## -శనిగపురంలో విషాదచాయలు

మహబూబాబాద్,ఆగస్టు23,ప్రభాతవార్త



కుమారుడు మృతి చెందడంతో ఆ విషయం తట్టుకోలేక తల్లి హఠాన్మరణం చెందిన సంఘటన శుక్రవారం మండలంలోని శనిగపురంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని శనిగపురం గ్రామానికిచెందిన మంద రవి(32) గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం రాత్రి మరణించాడు. ఖమ్మంలో ఉంటున్న తల్లి జ్యోతితో పాటు తమ్ముడు ఇద్దరు కలసి శనిగపురంలోని మృతుని వద్దకు వచ్చి బోరున విలపించారు. ఈ క్రమంలో తల్లి జ్యోతి ఎడ్చుకుంటూ ఒక్కసారిగా కుప్పకూలి హఠాన్మరణం చెందింది. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు మరణించడంతో శనిగపురంలో విషాదచాయలు అలుముకున్నాయి. రవికి బార్య, కుమారుడు ఉన్నారు. గత రెండు సంవత్సరాల జ్యోతి భర్త కూడా మరణించాడు. కాగా జ్యోతికి ఒక కుమారుడు, కూతురు ఉన్నారు.

# నూతన విద్యావిధానాన్ని రద్దు చేయాలి

మహబూబాబాద్,ఆగస్టు23,ప్రభాతవార్త



నూతన విద్యావిధానాన్ని వెంటనే రద్దు చేయాలని పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక శ్రీచైతన్య కళాశాలలో పిడిఎస్‌యు ఆధ్వర్యంలో శాస్త్రీయ విద్యావిధానంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం విద్యను కాషాయికరణ చేస్తూ విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తుందన్నారు. శాస్త్రీయ విద్యావిధానాన్ని అమలుచేసి అన్నివర్గాల ప్రజలకు సమాన విద్య అందించాలన్నారు. సాధారణ ప్రజానికం నుండి ప్రధానమంత్రి వరకు ఒకే రకమైన విద్యను అందించినప్పుడే శాస్త్రీయ విద్యావిధానం పూర్తిస్థాయిలో అమలవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్సైని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

కురవి,ఆగస్టు23,ప్రభాతవార్త



కురవి ఎస్సైగా సతీష్ ఇటీవల బాధ్యతలు స్వీకరించగా శుక్రవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి భూక్య బాలునాయక్ నాయకులతో కలసి బొకే అందజేసి శాలువాతో సత్కరించారు. కుల,మత,వర్గ విభేదాలు లేకుండా అన్ని వర్గాల వారికి సమాన న్యాయం చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. గంజాయి, డ్రగ్స్‌కు బానిసవుతున్న యువతకు కౌన్సిలింగ్ ఇచ్చి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. కురవి మండలాన్ని నేరరహిత మండలంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్‌రెడ్డి, బాలునాయక్, వేణుగోపాల్, భూక్య సురేందర్, సురేష్, బాసిరుద్దిన్, నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాఫీ రైతులకు వెంటనే రుణాలు చెల్లించాలి

నర్సింహులపేట,ఆగష్టు 23,(ప్రభాతవార్త)

మండల కేంద్రంలోని ఎస్‌బిఐ బ్యాంక్‌లో మాఫీ రైతులకు వెంటనే రుణాలు చెల్లించాలని సిపిఎం,కెవిపిఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రుణమాఫీ ఐన రైతులకు తిరిగి రుణం ఇవ్వాలంటే బ్యాంక్ అధికారులు జాప్యం వహిస్తున్నారన్నారు. 3వ విడుత రుణమాఫీ జాబితాలో పేరు వచ్చినాకూడ బ్యాంక్‌వారు రాలేదని తిప్పుకుంటున్నారని ఆరోపించారు. టోకెన్ల పేరుతో రైతులను తిప్పుకుంటున్నారన్నారు. బ్యాంక్‌లో దళారి వ్యవస్థను ఏర్పాటుచేసుకుని కాసులిచ్చిన వారికే రుణమాఫీ,తిరిగి చెల్లింపులు చేస్తున్నారన్నారు. ఇప్పటికైన బ్యాంక్ వారు వెంటవెంటనే రైతులకు చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేస్తే రైతుల పక్షాన ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గునిగంటి మోహన్,కెవిపిఎసన జిల్లా సహాయకార్యదర్శి మందుల యాకుబ్ నాయకులు యాకన్న,సురేష్,మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో పాఠశాలల సందర్శన

నెల్లికుదురు,ఆగష్టు 23, (ప్రభాతవార్త)



ఉపాధ్యాయ సంఘం టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో పాఠశాలల్లో నెలకొన్న సమస్యలు, సంఘ నిర్మాణ బలోపేతానికి మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శన చేసినట్లు సంఘం రాష్ట్ర కార్యదర్శి సిద్దోజు కవిత,జిల్లా ఉపాధ్యక్షులు బి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కెజిబివి ఉపాధ్యాయుల బదిలీలను స్వాగతిస్తున్నామన్నారు .గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న సిబ్బంది వేతనాలతో సమానంగా కెజిబివి అధ్యాపకులకు వర్తింపచేయాలన్నారు. బోధన,బోధనేతర సిబ్బందిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వై యాకయ్య,ప్రధాన కార్యదర్శి సంగ శ్రీనివాస్, కార్యదర్శి మదుసూదన్,సలీం,జిల్లా కౌన్సిలర్ వెంకటేశ్వర్లు, నవీన్,ప్రవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల కష్టసుఖాల్లో అండగా ఉంటా : మాజీ మంత్రి రెడ్యానాయక్

నర్సింహులపేట, ఆగష్టు 23, (ప్రభాతవార్త)



బిఆర్ఎస్‌పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటామని మాజీ మంత్రి రెడ్యానాక్ అన్నారు. శుక్రవారం మండలంలోని వంతడుపల మాజీ సర్పంచ్ సుదీర్‌రెడ్డి తండ్రి దామోదర్‌రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందటంతో వారి కుటుంబాన్ని ,పెద్దనాగారం పార్టీ యూత్ నాయకులు లింగమల్లు ఇటీవల రొడ్డు ప్రమాదంలో గాయపడగా పరమార్శించారు. అనంతరం మాట్లాడుతూ... నియోజవర్గంలో పార్టీ అధికారంలో ఉన్నా,లేకపోయినా తాము కార్యకర్తలకు ఏలాంటి కష్టం వచ్చిన ముందుంటామని భరోసా ఇచ్చారు. పార్టీ నాయకులు రవీందర్‌రెడ్డి, వీరస్వామి, సీతారాం నాయక్, వంశీ, దుర్గయ్య,కొంరెల్లీ,విక్రమ్,గంట మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## యుఎస్‌ఎఫ్ఐ రాష్ట్రకమిటీ సమావేశాలను జయప్రదం చేయాలి

మరిపెడ,ఆగష్టు23,(ప్రభాతవార్త)

ఈ నెల 27,28లో సిద్దిపేటలో జరిగే యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం నాయకులు పి.వీరబాబు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిద్దిపేట సభలో రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలు, భవిష్యత్తులో వాటి పరిష్కారానికి నిర్వహించబోయే కార్యాచరణపై చర్చించనున్నట్లు తెలిపారు. రోజురోజుకు మహిళలపై పెరుగుతున్న హత్యాచారాల నియంత్రణకు విద్యార్థి నాయకులు కృషిచేయాలన్నారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, మెస్, కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయాలన్నారు. నాయకులు కరిష్మా, నందిని, ఉమ, శ్రావణి, ప్రియాంక, స్వాతి, శ్రీకాంత్, జస్వంత్, నాగేష్,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల సంఖ్యను పెంచాలి

చెన్నారావుపేట, ఆగస్టు 23, (ప్రభాతవార్త)



అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల సంఖ్యను పెంచాలని సీడీపీఓ మధురిమ అన్నారు. శుక్రవారం చెన్నారావుపేట మండల పరిషత్ కార్యాలయంలో చెన్నారావుపేట, నెక్కొండ మండలాల అంగన్వాడీ టీచర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న పిల్లల బరువులు కొలిచి వారి తల్లులకు కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలను పూర్వ ప్రాథమిక పాఠశాలలుగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ హేమలత, ఎంపీడీఓ శ్రీవాణి, అంగన్వాడీ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## పశ్చిమ బెంగాల్లో ఘటనను నిరసిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ

నల్లబెల్లి, ఆగష్టు 23, (ప్రభాతవార్త)




78 సంవత్సరాల స్వతంత్ర భారతవానిలో పూర్తిగా స్త్రీలకు రక్షణ లేకుండా పోయిందని అందుకు నిదర్శనమే దేశవ్యాప్తంగా మహిళల మీద జరుగుతున్న అఘాయిత్యాలు హత్యలు, అందుకు నిదర్శనమని పశ్చిమబెంగాల్లో జరిగిన జూనియర్ డాక్టర్ మౌమిత హత్య నిరసిస్తూ సిపిఐ(ఎంఎల్) న్యూడెమాక్రసీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నల్లబెల్లి మండలం గొల్లపల్లిలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యూడెమాక్రసీ డివిజన్ కార్యదర్శి ఎలకంటి రాజేందర్, ఇట్టబోయిన రవి, ఎల్లబోయిన ఐలన్న, నలుపాల రమేష్, పొన్నం మహేష్, రాజు, కొమురయ్య, అంజిబాబు, మల్లేష్, పిడబ్ల్యూ నాయకురాలు హైమ, స్వరూప, భూషబోయిన రాజక్క, లచ్చమ్మ, పేరబోయిన అన్వేష్, సొనబోయిన రమేష్, శ్రీనాథ్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం


చెన్నారావుపేట, ఆగష్టు 23,(ప్రభాతవార్త)



మండలంలోని జోజీపేట నారాయణ తండ గ్రామంలో అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి స్థానికులు ఆర్థిక సహాయం అందించారు. గ్రామంలోని సంద ఈరవ్వకు చెందిన ఇల్లు ఇటీవలే ప్రమాదవశాత్తు కాలిపోయిన విషయం తెలిసిందే. ఈ మేరకు గ్రామానికి చెందిన దాతలు ముందుకు వచ్చారు. తమ వంతు సహాయం వారి కుటుంబానికి 6వేలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యం రవి చందు, లచ్చు దేవిలాల్, రమేష్, స్వామి, రాజేష్, కుమార్ స్వామి, కవితలు ఉన్నారు.

## పాఠశాలకు బీరువా బహుకరణ

చెన్నారావుపేట, ఆగష్టు 23, (ప్రభాతవార్త)



చెన్నారావు పేట మండలంలోని పాపయ్యపేట ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న వెంకటరమణ రావు పాఠశాలకు సుమారు రూ. 10వేల విలువ గల బీరువాను బహుకరించినట్లు హెచ్‌ఎం ప్రభాకర్‌రావు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు వెంకటరమణరావును పాఠశాల హెచ్‌ఎం, గ్రామస్తులు అభినందించారు.

# తొర్రూరు వార్త



## విద్యార్థులకు పోలీసులచే అవగాహన

ఇనుగుర్తి,ఆగష్టు 23, (ప్రభాతవార్త)



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూరల్ సిఐ సర్వయ్య, స్థానిక ఎస్సై మురళిధర్‌రాజు ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు సైబర్‌క్రైం, నేరాలపై,బాల్య వివాహాలపై, మత్తు పదార్థాలపై అవగాహణ కలిగించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రూపారాణి, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

దంతాలపల్లి,ఆగష్టు 23,(ప్రభాతవార్త)



సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎంపిడిఓ వివేక్ అన్నారు. శుక్రవారం పిహెచ్‌సి డా. చైతన్య ఆధ్వర్యంలో మండలంలోని వేములపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో 114మంది స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి,జ్వర బాదితుల రక్త నమూనాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ అప్పరోపాష, హెల్తుసూపర్‌వైజర్ శ్రీనివాసులు,ఎఎన్ఎం సుభద్ర, అనూష, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలి

చిన్నగూడూరు,ఆగష్టు 23,(ప్రభాతవార్త)

మండలంలోని ఉగ్గంపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని శుక్రవారం జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మురళీధర్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. రిజిస్టర్‌లను పరిశీలించి డెంగ్యూ, రాపిడ్ కిట్స్ గురించి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రవీణ్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశావర్కర్లు ప్రతిరోజు ఇంటింటి సర్వే చేయాలని,ప్రతి గ్రామంలో మెడికల్ క్యాంపులు నిర్వహించి జ్వరానికి సంబంధించిన కేసుల వివరాలను అందజేయాలన్నారు. పంచాయతీరాజ్, ఐసిడిఎస్, వసతిగృహాల ఇంచార్జులతో సమన్వయం చేసుకుంటూ జ్వర బాధితులకు అన్నిరకాల పరీక్షలు చేసి మందులు అందజేయాలన్నారు. ఆశాలు, అంగన్వాడి కార్యకర్తలు గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో పనిచేయాలని, ప్రతి గ్రామంలో పారిశుధ్యం పనులు జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో సుదర్శన్, వనాకర్‌రెడ్డి, రాధాకుమారి, స్టాఫ్‌నర్సు మాధవి, ఫార్మసిస్ట్ బాబురావు, ఎల్‌టి బిచ్చనాయక్ తదితరులు పాల్గొన్నారు.



## గంజాయి విక్రయదారుడు అరెస్టు

*భీమదేవరపల్లి, ఆగస్టు 23, ప్రభాతవార్త*

గంజాయి విక్రయదారున్ని ముల్కనూర్ ఎస్సై సాయిబాబు అరెస్టు చేశారు. ముల్కనూర్ ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం హనుమకొండ జిల్లా హసన్పర్తి మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన మట్ల దిలీప్ (32) 2022 నుండి గుర్తు తెలియని వ్యక్తుల ద్వారా గంజాయి మహారాష్ట్ర నుండి గంజాయి తెచ్చుకొని తాగడం అలవాటు చేసుకొని తన అవసరాల నిమిత్తం గంజాయి కొంత భాగాన్ని అమ్ముతూ భీమదేవరపల్లి మండలం, కొత్తపల్లి శివారులో పోలీసులను చూసి పారిపోతూ ప్రయత్నించగా పట్టుకోవడం జరిగిందని కేసు నమోదు చేసి ధర్యాప్తు జరుపుతున్నామని ఎస్సై తెలిపారు. గంజాయి విక్రయదారున్ని పట్టుకోవడంలో చాకచక్యంగా ప్రదర్శించిన ఎస్సై సాయిబాబాను పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ తిరుపతి



మోహన్‌బాబు, వెంకటేశ్వర్లు శోభన్, శివరాజు, రాజు పోలీస్ సిబ్బందిని సిఐ రమేష్ అభినందించారు.

## అక్రమంగా మట్టి, ఇసుక తరలిస్తే కఠినచర్యలు తప్పవు

**ఎస్ఐ సృజన్‌కుమార్**

*దేవరుప్పుల, ఆగస్టు 23 ప్రభాతవార్త :*

అసైన్డ్ భూములు, ప్రభుత్వ భూముల నుంచి అక్రమంగా మట్టిని, ఇసుకను తరలించిన కఠిన చర్యలు తప్పవని దేవరుప్పుల ఎస్ఐ సృజన్‌కుమార్ హెచ్చరించారు. గురువారం సాయంత్రం దేవరుప్పుల మండలకేంద్రంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ట్రాక్టర్లలో అక్రమంగా మట్టిని తరలిస్తుండగా పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి తరలించినట్లు తెలిపారు. ఈసందర్భంగా ఎస్ఐ సృజన్‌కుమార్ మాట్లాడుతూ అసైన్డ్ భూములు, ప్రభుత్వ భూముల నుంచి అక్రమంగా తరలించవద్దని అధికారులు హెచ్చరించినా మట్టిరవాణా ఆగడం లేదని, మైనింగ్, రెవెన్యూ సహా ప్రభుత్వ శాఖల అనుమతులు లేకుండానే గుట్టుచప్పుడు కాకుండా



మట్టి తరలించి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని, ఇకనుంచి ఎవరైనా అక్రమంగా మట్టిని కానీ, ఇసుకను తరలిస్తే చట్టరిత్యా కఠినచర్యలు తప్పవని ఎస్ఐ సృజన్‌కుమార్ హెచ్చరించారు.

## విద్యుద్ఘాతంతో రైతుకు గాయాలు

*గూడూరు, ఆగస్టు 23, ప్రభాతవార్త*

విద్యుద్ఘాతానికి గురైన రైతు గాయపడిన సంఘటన మండలంలోని భూపతిపేట సమీపంలో జరిగింది. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని సీతానాగారం శివారు భూక్యదస్రుతండాకు చెందిన రైతు గుగులోతు భిక్కు భూపతిపేట సమీపంలో గల వ్యవసాయభూమిలో వరి సాగు చేస్తున్నాడు. వ్యవసాయబావికి చెందిన విద్యుత్‌మోటారు కనెక్షన్ వైరు విద్యుత్ స్తంభం వద్ద తెగిపోవడంతో దానిని సరిచేసే ప్రయత్నానికి పూనుకున్నాడని, విద్యుత్ స్తంభం ఎక్కేందుకు ఆ ప్రాంత విద్యుత్ ఉద్యోగి సహకారంతో సబ్‌స్టేషన్ నుండి ఎల్‌సి తీసుకున్నాడని, స్తంభం ఎక్కి వైర్లు సరి చేస్తున్న క్రమంలో ఆ లైన్‌పై విద్యుత్ సరఫరా రావడంతో రైతు భిక్కు విద్యుద్ఘాతానికి గురై స్తంభం మీది నుండి పొలంలో పడిపోయాడని తండావాసులు తెలిపారు. ఈ సంఘటనలో రైతు చేతులు, పిరుదులకు గాయాలైనట్లు తెలిపారు. వెంటనే వైద్య చికిత్స కై హనుమకొండకు తరలించినట్లు తెలిపారు. అయితే సబ్‌స్టేషన్‌లో జరిగిన పొరపాటు కారణంగానే ఎల్‌సి తీసుకున్న లైన్‌పై ఎల్‌సి రిటర్న్ ఇవ్వకుండానే విద్యుత్ సరఫరా జరిగిందని ఆగ్రహించిన తండా వాసులు సబ్‌స్టేషన్ వద్దకు వెళ్లి ఆపరేటర్‌తో గొడవకు దిగినట్లు తెలిసింది. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి వెళ్లడంతో



సమస్య సద్దుమణిగినట్లు తెలిసింది. అయితే గాయపడిన రైతుకు చికిత్సకయ్యే ఖర్చు మొత్తం తామే భరిస్తామని సం బంధిత విద్యుత్ ఉద్యోగులు లిఖితపూర్వకంగా హామీ ఇవ్వడంతో తండావాసులు శాంతించినట్లు సమాచారం.

## షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలి

### మాయమాటలతో అన్నదాతలకు కుచ్చుటోపి పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం

### -దేవుళ్లపై ఓట్లు వేసి అభాసుల పాలు చేసిన సీఎం

### -మాజీ మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి



*-పరకాల, ఆగస్టు 23,ప్రభాతవార్త*

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులకు షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మాజీ మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటలతో మాయ చేసి అన్నదాతల ఆగ్రహాన్ని తెల్లార్చడానికి మంత్రులు చేస్తున్న ప్రయత్నాలు విఫలమయ్యాయన్నారు. రైతులకు రుణమాఫీ చేయకుండా సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ జరగలేదంటూ బ్యాంకుల మీదకి తోసేస్తున్నారని ఆరోపించారు. డిసెంబర్ 9న కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తొలి సంతకం రుణాఫీ మీద చేస్తామని చెప్పి మాటను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మార్చారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల కోసం ఓట్లు దండుకోవడానికి తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఆలయాల మీద ఒట్లు వేసి ప్రతి రైతుకు రుణమాఫీ చేస్తానని చెప్పడం జరిగిందని తీరా గెలిచిన తర్వాత షరతులతో రుణమాఫీ చేసి రైతుల మనోభావాలతో ఆడుకు oటు న్నారన్నారు. డిసెంబర్లో చెప్పింది రూ.49వేల కోట్లు. జనవరి వచ్చే సరికి రూ.40వేల కోట్లు, జులై నాటికి రూ. 31వేల కోట్లు చివరికి బడ్జెట్లో ఇచ్చింది రూ. 40వేల కోట్లు, జులై నాటికి రూ.31వేల కోట్లు చివరికి బడ్జెట్లో ఇచ్చింది. రూ.26వేల కోట్లు చివరకు చెప్పింది రూ.17 వేల కోట్లు తీరా రుణమాఫీ అయింది 7500 కోట్లు అని అన్నారు. 41.78 లక్షలమంది రైతులు ఉంటే 22 లక్షల మందికి రుణమాఫీ అయింది. ఎలాంటి షరతులు లేకుండా రైతులకు ఇచ్చిన హామీ మేరకు రూ. రెండు లక్షల రుణమాఫీ చేసి అంతే రైతు ద్రోహి ప్రభుత్వాన్ని వదిలిపెట్టబోమని తెలిపారు. దేవుళ్లను కూడా వదలకుండా ఓట్ల కోసం సీఎం రేవంత్‌రెడ్డి అబద్దాలు చెబుతూ ప్రజలను మోసం చేస్తున్న విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ఆరు గ్యారంటీలు అటకెక్కిపోయాక, రైతు రుణమాఫీ తుంగలో తొక్కి రైతులకు అన్యాయం చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. వెంటనే తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్తూ షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి లేకుంటే మరో ఉద్యమం తప్పదు అని హెచ్చరించారు.

# నేరాలు-దారుణాలు

## ఆంధ్రయువతిని మోసం చేసిన వ్యక్తులపై కేసు నమోదు

*భీమదేవరపల్లి, ఆగస్టు 23, ప్రభాతవార్త*

ఆంధ్ర యువతిని మోసం చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేసినట్టు ముల్కనూర్ ఎస్సై సాయిబాబా తెలిపారు. ముల్కనూర్ ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రాజమండ్రి జిల్లా, సీతనగరం మండలం, చిన్న కూడేపూడి గ్రామానికి చెందిన చిడిపి చంద్రకళ ముల్కనూర్ గ్రామానికి చెందిన బొల్లంపల్లి రామచంద్రం రెండవ కుమారుడైన బొల్లంపల్లి రంజిత్ రాజమండ్రి లోని ప్రైవేట్ ఆసుపత్రిలో రిసెప్షనిస్ట్‌గా పనిచేస్తున్న క్రమంలో అదే ఆసుపత్రిలో స్టాఫ్ నర్స్‌గా పనిచేస్తున్న నన్ను ఇష్టపడి ప్రేమించి నాతో పది సంవత్సరాలు సహజీవనం చేసి ప్రేమ విషయం తన కుటుంబ సభ్యులకు చెబుతానని ముల్కనూర్‌కు వచ్చి బొల్లంపల్లి రంజిత్ నన్ను పెళ్లి చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నా రంజిత్ కుటుంబ సభ్యులు సుముఖంగా లేకపోవడంతో ఈ నెల 10న రంజిత్ కుటుంబ సభ్యులైన బొల్లంపల్లి రామచంద్రం, బొల్లంపల్లి రాజు, బొల్లంపల్లి కనకలక్ష్మి, రమాదేవి, ధనలక్ష్మి వీరిని రంజిత్ ఆచూకీ అడగ నిర్లక్ష్యపు సమాధానం చెబుతూ బెదిరించారని ఫిర్యాదు చేయడంతో ముల్కనూర్ ఎస్సై సాయిబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## పురుగుల మందుతాగి వ్యక్తి ఆత్మహత్య

*తరిగొప్పుల, ఆగస్టు 23 ప్రభాతవార్త :*

పురుగుల మందుతాగి ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలపరిధిలోని జాలుబాయి తండా గ్రామపంచాయతీలో శుక్రవారం నెలకొంది. సంఘటనకు సం బంధించిన పోలీసులు తెలిపిన వివరాల మేరకు.... మండలంలోని జాలుబాయి తండా గ్రామ పంచా యతీలో సభావత్‌సుమన్ నాయక్ (26)కు మూడునెలల క్రితం వివాహం కాగా, కొద్దికాలం తరువాత అతడి భార్య తనతో ఉండక పోవడంతో పెద్దమనుషుల సమక్షంలో చర్చలు జరిపినప్పటికీ తన భార్య తనతో ఉండటం లేదని, మనస్థాపానికి గురై శుక్రవారం ఉదయం తన బావివద్ద పురుగుల మందుతాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈవిషయమై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అయ్యల శ్వేత తెలిపారు.

## చికెన్‌పల్లి గ్రామంలో వ్యక్తి అనుమానాస్పద మృతి

*భూపాలపల్లి రూరల్, ఆగస్టు 23, ప్రభాతవార్త*

భూపాలపల్లి మండలం చికెన్‌పల్లి గ్రామానికి చెందిన గుగులోత్ పూల్‌సింగ్ అనుమానస్పదంగా మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే చికెన్‌పల్లి గ్రామానికి చెందిన గుగులోతు లక్ష్మీ తన కుమారుడు కూల్‌సింగ్ తన భార్యతో ఉన్న గొడవలు నేపథ్యంలో పురుగుల మందు తాగి చనిపోయినట్లు మృతుడు తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించినట్లు భూపాలపల్లి ఎస్ఐ సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## పోలీసుల ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ

*చిట్యాల, ఆగస్టు 23, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని శివాజీ చౌరస్తా వద్ద ఎస్సై షాఖాన్ ఆధ్వర్యంలో పోలీసులు శుక్రవారం సాయంత్రం భారీగా వాహనాలను తనిఖీలు చేపట్టారు. వాహనాల పత్రాలను పరిశీలించి, నంబర్ ప్లేట్లు లేని వాహనాలను గుర్తించి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మైనర్లు వాహనాలను నడిపితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఎస్ఐలు, కానిస్టేబుల్స్, సిబ్బంది ఉన్నారు.

## విష జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలి : జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నర్సంపేట, ఆగస్టు 23, ప్రభాతవార్త

మలేరియా,డెంగ్యూ విష జ్వరాలు ప్రబలకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద పేర్కొన్నారు. శుక్రవారం నర్సంపేట మండలంలోని బానోజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు.ఫీవర్ సర్వే మందుల రికార్డులను తనిఖీ చేశారు. మలేరియా డెంగ్యూ,విష జ్వరాల వివరాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా జ్వరాలు ఉన్నట్లయితే తప్పనిసరిగా పరీక్షలు చేయాలన్నారు.ఇప్పటికే జిల్లాలోని అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలకు జ్వరాల టెస్ట్ కిట్లను అందించామని,ఆశ వర్కర్లు ఏఎన్ఎంలు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో తిరగాలని కలెక్టర్ సూచించారు. ఇకవేళ మలేరియా,డెంగ్యూ,విష జ్వరాలతో సీరియస్‌గా ఉంటే ఎంజీఎం ఆసుపత్రికి రిఫర్ చేయాలని అన్నారు.నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సిబ్బందితో పాటు మందులను అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. బానోజీపేటలో నిర్వహిస్తున్న ఆరోగ్య శిబిరాన్ని కలెక్టర్ సందర్శించి అందిస్తున్న వైద్యం గురించి రోగులకు కలెక్టర్ నేరుగా అడిగి తెలుసుకున్నారు. హెల్త్ క్యాంప్‌లో రోగులకు అందిస్తున్న ఔషదాలను ఈ సందర్భంగా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం నర్సంపేటలోని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్‌ను కలెక్టర్ సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. విద్యార్థులకు గుణాత్మక విద్య అందించడంతోపాటు మెనూను తుచ తప్పకుండా పాటిస్తూ నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు పారిశుద్ధ్యం మెరుగుపరుచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ అరుణ్ చంద్ర, రెసిడెన్షియల్ స్కూల్ ప్రత్యేక అధికారి ఇసాక్ అలీ, వైద్యాధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## మహిళలు చిన్నారులకు భద్రతకు ప్రాధాన్యత ఇవ్వండి

### వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్‌ఝా

హన్మకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త:

మహిళలు, చిన్నారుల భద్రతకు అధికారులు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని వరంగల్ పోలీస్ కమీషనర్ అధికారులకు సూచించారు. నెలవారి నేర సమీక్ష సమావేశంలో భాగంగా వరంగల్ పోలీస్ కమీసనరేట్ పరిధికి చెందిన పోలీసు అధికారులతో వరంగల్ పోలీస్ కమీషనర్ శుక్రవారం పోలీస్ కమీషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డీసీపీలు, అదనపు డీసీపీలు, ఏసీపీలు ఇన్స్‌స్పెక్టరు, ఎస్ఐలు పాల్గొన్న ఈ సమావేశంలో పోలీస్ కమీషనర్ ముందుగా జోన్లవారిగా పెండింగ్ కేసులు, కేసు ప్రస్తుత స్థితిగతులు, కేసుల్లోని నింధితుల అరెస్టుకు గల జాప్యం మొదలైన వాటిపై పలీస్ కమీనర్ సంబంధిత స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. వీటితో పాటు సమీక్షలో మహిళలపై జరిగిన నేరాలకు సంబంధించిన కేసులు, ఫోక్సో, గంజాయి, సైబర్ దొగతనాలు, రోడ్డు ప్రమాదాలు, ఎన్‌సిఎస్టీ కేసులపై పోలీస్ కమీషనర్ సమీక్షా జరిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ నేరాల నియంత్రణపై ఉన్నతాధికారులు సైతం రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తూ క్రింది స్థాయి సిబ్బంది పనితీరు పర్యవేక్షించాలని, ప్రధానంగా మహిళలు, పిల్లలపై నేరాలకు పాల్పడే వారిపై కఠినమైన సెక్షన్ల క్రింద కేసులు నమోదు చేసి వారికి తప్పకుండా శిక్షలు పడే విధంగా అధికారులు నైపుణ్యంతో దర్యాప్తు చేపట్టాలన్నారు.ఈ సమావేశంలో సెంట్రల్, వెస్ట్‌జోన్ డీసీపీలు, షేక్ సలీమా, రాజమహేంద్రనాయక్, అదనపు డీసీపీలు రవి, సురేష్‌కుమార్‌తో పాటు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.




## రాష్ట్ర స్థాయికి ఎంపికైన స్పోర్ట్స్ విద్యార్థులు

కొత్తగూడ ఆగస్టు 23 ప్రభాతవార్త

భాస్కెట్‌బాల్ విభాగంలో రాష్ట్ర స్థాయికి ఎంపికైన కొత్తగూడ గిరిజన బాలుర సంక్షేమ స్పోర్ట్స్ పాఠశాలల విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు సారయ్య,పిడి కొమ్మాలు,పీఈటి ప్రవీణ్ కోచ్‌లు సుధీర్, దనజి,జపయ్యలు అభినందించారు.అనంతరం సారయ్య మాట్లాడుతూ ఈ నెల 18న హబూబాబాద్ జిల్లా స్థాయిలో నిర్వహించిన భాస్కెట్‌బాల్ ఆటలలో 16 సంవత్సరాల విభాగంలో 10వ తరగతి చదువతున్న వి సంతోష్,ఎస్ అజయ్ లు అత్యుత్తమ ప్రదర్శన కనబర్చి హైదరాబాద్ లో నిర్వహించ బడే భాస్కెట్ బాల్ రాష్ట్ర స్థాయికి ఎంపికైనారని తెలిపారు.



## రాష్ట్రం ఎలా పురోగమిస్తుందో సామాజిక ఆర్థిక దృక్పథం తెలియజేస్తుంది...



### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ..

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

ఆర్థిక వృద్ధి, సామాజిక అభివృద్ధి, కీలక ఆర్థిక సూచికలను క్రోడికరించి ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాలలో మన రాష్ట్రం ఎలా పురోగమిస్తుందో తెలంగాణ సామాజిక ఆర్థిక దృక్పథం 2024 తెలియజేస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్‌లో ముఖ్య ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సామాజిక ఆర్థిక దృక్పథం 2024 పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ పుస్తకంలో అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించిన సమగ్ర సమాచారం పొందుపరిచినట్లు పేర్కొన్నారు. వ్యవసాయం, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మరియ ఫార్మాస్యూటికల్స్‌తో సహా విభిన్న రంగాల ద్వారా రాష్ట్ర ఆర్థిక స్థితిని, రాష్ట్రం యొక్క వ్యూహాత్మకస్థానం, నైపుణ్యం కలిగిన శ్రామికశక్తి మరియు సహాయక విధానాలు గణనీయమైన పెట్టుబడులు, ఆర్థిక వృద్ధి మరియు ఉపాధి అవకాశాలను తెలియజేస్తూ ప్రణాళికా శాఖ ఈ పుస్తకాన్ని తయారు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాలు సాధనలో వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యే అభ్యర్థులకు ఈ పుస్తకం చాలా ఉపయోగపడుతుందని అన్నారు. సమగ్ర సమాచారంతో పుస్తక రూపకల్పనలో భాగస్వాములైన అన్ని విభాగాల అధికారులను, సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ముఖ్య ప్రణాళిక అధికారి శామ్యూల్, గణాంక అధికారి బి.జవహర్ లాల్, ఉప గుణాంక అధికారులు కె.అలివేలు, కె.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## నూతన ఆర్‌వోఆర్ చట్టంతో భూసమస్యలకు పరిష్కారం

### హన్మకొండ కలెక్టర్ ప్రావీణ్య

హన్మకొండ జిల్లాబ్యూరో- ప్రభాతవార్త:

నూతన ఆర్ఓఆర్-2024 ముసాయిదా చట్టంలో భూ సమస్యల పరిష్కారానికి చాలా అంశాలు ఉన్నాయని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రవీణ్య అన్నారు.శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా స్థాయిలో నూతన రెవెన్యూ(ఆర్ఓఆర్)-2024 ముసాయిదా చట్టంపై చర్చా కార్యక్రమం నిర్వహించారు. ఈ చర్చా కార్యక్రమానికి రెవెన్యూ అధికారులతో పాటు జిల్లాలలోని పలు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చైర్మెన్లు, విశ్రాంత రెవెన్యూ అధికారులు, న్యాయవారులు, రైతు సంఘాల నాయకులు, రైతులు హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు నూతన చట్టానికి సంబంధించిన సలహాలు, సూచనలు ప్రభుత్వానికి నివేదించేందుకు చర్చా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నూతన ఆర్ఓఆర్ చట్టంలో పొందుపరిచిన అంశాలతో పాటు ఇంకా ఏవైనా చేర్చాల్సిన అంశాలు,ఇంకా ఏవైనా లోపాలు ఉన్నట్లయితే ఈ చర్చా కార్యక్రమంలో తెలియజేసిన సలహాలు సూచనలు దోహదపడతాయన్నారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం నూతన చట్టం రూపకల్పనకు సలహాలు, సూచనలు తీసుకుంటుందన్నారు.నూతన చట్టం ముసాయిదాపై చర్చా, కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, వ్యవసాయ శాఖ జేడీ రవీందర్ సింగ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.





విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

జయశంకర్ భూపాలపల్లి : పలిమెల,మహదేవ్‌పుర్, గోరికొత్తపల్లి
జనగామ : స్టేషన్‌ఘన్‌పూర్, జాఫర్‌ఘడ్, కొడకండ్ల
ములుగు : ములుగు టౌన్, ములుగు రూరల్,వెంకటాపుర్
మహబూబాబాద్ : డోర్నకల్, మహబూబాబాద్ టౌన్,
మహబూబాబాద్ క్రైం, పెద్ద వంగర, తొర్రూరు రూరల్

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364